## ప్రజావాణితో సమస్యల పరిష్కారం



**సిరిసిల్ల జూన్ 23 నవభూమి బ్యూరో** కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మొత్తం 261 దరఖాస్తుల రాక ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ప్రజావాణికి మొత్తం 261 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 106, హౌసింగ్ శాఖకు 53, డీఆర్డీఓకు 34,జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి 14, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు 12, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా విద్యాధికారికి ఐదు చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారికి నాలుగు, సెస్ కార్యాలయం, మున్సిపల్ కమిషనర్ వేములవాడకు మూడు చొప్పున,ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్, ఎస్పీ కార్యాలయం, ఎస్సీ కార్పొరేషన్, అటవీశాఖ, జిల్లా పౌరసరఫరాల శాఖ, ఎంపీడీఓ గంభీరావుపేట, జీఎం ఇండస్ట్రీస్, జిల్లా వైద్యాధికారి, వేములవాడ రాజన్న ఆలయ ఈఓకు రెండు చొప్పున, ఎంపీడీఓ ముస్తాబాద్ కు ఒక దరఖాస్తు వచ్చింది.కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ వంగవేటి హన్మంతరావు చంద్రకళ గార్ల జ్ఞాపకార్థం పుస్తకదానం

### అవోపా హుజూర్‌నగర్ ఆధ్వర్యంలో పుస్తకదానం



**గరిడేపల్లి నవభూమి:** గరిడేపల్లి మండలం రంగాపురం ప్రాథమిక పాఠశాల లో విద్యార్థుల అవసరము రీత్యా ఉపాధ్యాయులు చారుగుండ్ల రాజశేఖర్ హుజూర్నగర్ వాస్తవ్యులు, అవోపా హుజుర్నగర్ అధ్యక్షులు వంగవేటి సతీష్‌ని సహకారం అడుగగా విద్యార్థులకు స్టేషనరీ అందజేశారు దైవ సమానులు, మాతృమూర్తులు అవోపా హుజుర్నగర్ వ్యవస్థాపకులు స్వర్గీయ వంగవేటి హనుమంతరావు -చంద్రకళ గార్ల జ్ఞాపకార్థం 6500 రూపాయలతో పుస్తకాలు, స్కూల్ బ్యాగ్, స్టేషనరీ ని అందజేశారు.కాంప్లెక్స్ హెడ్ మాస్టారు సువర్ణ మాట్లాడుతూ దాతల సహకారం ఎనలేనిదని, పేద విద్యార్థులకు విద్యధానం వల్ల విద్యార్థుల భవిష్యత్ కి బంగారు బాటలు వేసిన వారౌతారు అని వారి సహకారంని అభినందించారు. వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిశెట్టి లక్ష్మయ్య, ఉపాద్యాయులు చారుగుండ్ల రాజశేఖర్ పాఠశాల సహసిబ్బంది కళ్యాణి, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేసారు.

## ఆమ్‌ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ త్రిపాఠికి వినతిపత్రం



**మిర్యాలగూడ నవభూమి, జూన్ 23:-** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి సోమవారం జరిగిన ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. ప్రైవేటు పాఠశాలల ఫీజులపై, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత, ఉపాధ్యాయుల నియామకాలపై అదే విధంగా ఆర్టిఇ యాక్ట్ ప్రకారం ,ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం పేద విద్యార్థులను చేర్చుకొని వారికి ఉచిత విద్యను కల్పించాలని, పార్టీ తరఫున కలెక్టర్ త్రిపాఠిని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డాక్టర్ అన్సారీ, జిల్లా అధ్యక్షులు మహమ్మద్ కుతుబొద్దీన్, యూసఫ్, అశోక్, రవీందర్ పాల్గొన్నారు.

## జూలై 4,5న పారంపర్య వైద్య మహా సంఘం ప్రథమ వార్షికోత్సవానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఆహ్వానం

### తప్పకుండా వస్తానని హామీ ఇచ్చిన మంత్రి కిషన్ రెడ్డి

**మిర్యాలగూడ నవభూమి, జూన్ 23:-** పారంపర్య వైద్య మహా సంఘం ప్రథమ వార్షికోత్సవం జూలై 4, 5, 6న యాదగిరి గుట్టలో జరుపుటకు పూరి స్థాయి ఏర్పాట్లు చేస్తున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని సోమవారం నాడు సంఘం తరఫున హైదరాబాద్ లో తన కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రం అందించామన్నారు. కార్యక్రమానికి వస్తానని మంత్రి హామీ ఇచ్చారన్నారు. వనమూలిక వైద్యమును మరింత విస్తరించి ప్రజలకు మంచి వైద్యం అందించడంతోపాటు జీవన విధానంను నేర్పించాలన్నారు. భవిష్యత్తులో ప్రమాదకర అనారోగ్యాలు రాకుండా అరికట్టే బాధ్యత వనమూలికా వైద్యులకు ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పండిట్ శ్రీనివాస్ గురూజీ, యాత్రి మహర్షి, దుర్గారాణి పాల్గొన్నారు.



## తెలంగాణ బోనాల పాట షూటింగ్‌లో అలరించిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం

**గరిడేపల్లి నవభూమి** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం తెలంగాణ బోనాల పాట షూటింగ్ లో అలరించారు. బిగ్ బాస్ నటులు భోలే, తెలంగాణ జానపద డాన్సర్లు వర్షిణి %ఽ% పూజ నాగేశ్వరి లతో సూర్యాపేట జిల్లా ఉప్పలపాడు బంగారు మైసమ్మ దేవాలయం లో జరిగిన సందర్భంగా డప్పు బృందం అలరించారు.డప్పు బృందం వారిని అక్కడ ఉన్నా వారు అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో సతీష్ మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అమరవరపు సతీష్, బృందం సభ్యులు కల్పనా, వీరబాబు, నాగమణి, అనురాధ, శోభన్, రాణి, సంధ్య, వెంకట్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## బనకచర్ల నీటి సమస్యపై

# అఖిలపక్షం ఏర్పాటు చేయాలి

- స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే జరపాలి
- యుద్ధాలు వద్దు...శాంతిని నెలకొల్పాలి
- మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి





**మిర్యాలగూడ నవభూమి జూన్ 23:-** బనకచర్ల నీటి సమస్యపై ప్రభుత్వం అఖిలపక్షం ఏర్పాటు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని యాద్గార్ పల్లి గ్రామం ఎస్ఎన్డి ఫంక్షన్ హాల్లో జరుగుతున్న నియోజక వర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులలో ఆయన ప్రారంభ ఉపన్యాసం చేశారు. గోదావరి జలాలపై ఏపీ ప్రభుత్వం నిర్మించే బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాల మధ్య వివాదం తలెత్తిన బనకచర్లపై ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టుపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. స్థానిక సంస్థల ప్రభుత్వాలు లేకపోవడంతో గ్రామాల్లో సమస్యలు తిష్టవేశాయని ఆరోపించారు. ఎన్నికలు జరగకపోవడంతో కేంద్ర నిధులు రావటం లేదన్నారు. వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత వానాకాలం సీజన్ కొనసాగుతున్నందున గాదులకు అవసరమైన ఎరువులు విత్తనాలు కల్తీ లేకుండా ఉండేలా చూడాలని సూచించారు. నాణ్యమైన ఎరువులు విత్తనాలు అందించాలని కోరారు. పెండింగ్లో రైతుభరోసా, రైతు రుణ మాఫీ వెంటనే విడుదల చేయాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పేదలకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ పథకాలు అందించాలని సూచించారు. ప్రపంచంలో దేశాల మధ్య యుద్ధాలు జరగడం వలన ప్రజలపై భవిష్యత్తులో భారాలు పడే అవకాశం ఉందన్నారు. యుద్ధాలు ఆపాలని, శాంతిని నెలకొల్పాలని, చర్చల ద్వారా పరిష్కార మార్గం చూపాలని సూచించారు. సరళీకృత ఆర్థిక విధానాల అనే అంశంపై సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి వివరించారు. అనంతరం క్యూబా సహాయార్థం 12,015 రూపాయలను విరాళాలుగా సేకరించి రాష్ట్ర కమిటీకి అందజేయాలని జూలకంటి రంగారెడ్డికి అందజేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, ప్రిన్సిపాల్ వీరేపల్లి వెంకటేశ్వర్లు, పట్టణ ఒన్, టు టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, బావాండ్ల పాండు, మండల కార్యదర్శులు రవి నాయక్, వినోద్ నాయక్, శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు చౌగాని సీతారాములు, అయూబ్, సీనియర్ నాయకులు గాదె పద్మ, సత్యనారాయణలు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభకు

# ప్రతినిధిగా సైదానాయక్



**మిర్యాలగూడ నవభూమి జూన్ 23:-** ఎస్ఎఫ్ఐ 18వ జాతీయ మహాసభలకు వీరారెడ్డి జ్ఞాపికగా స్వాతంత్ర ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలతో కూడిన ఎస్ఎఫ్ఐ జెండాను రాగిరెడ్డి వీరారెడ్డి కుటుంబ సభ్యులతో మిర్యాలగూడ మాజీ మున్సిపల్ చైర్మన్ డబ్బికారి మల్లేష్ మహాసభ ప్రతినిధిగా ఎన్నికైన సైదానాయక్ కు సోమవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 18వ జాతీయ మహాసభలు కేరళ రాష్ట్రం కొచ్చికోడ్ నగరంలో ఈనెల 27 నుండి 30 వరకు నిర్వహిస్తున్న మహాసభకు ప్రతినిధిగా మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదానాయక్ ఎంపికయారు. మహాసభలకు ప్రతినిధిగా హాజరవుతున్న సైదానాయక్ కు మిర్యాలగూడ ప్రాంతవాసి అమరజీవి రాగిరెడ్డి వీరారెడ్డి జ్ఞాపికను పంపించడం జరిగిందన్నారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమాల కొరకు గల్లి నుంచి ఢిల్లీ దాకా చర్చించి భవిష్యత్తు కార్య చరణ రూపొందించడానికి ఉపయోగపడుతుందన్నారు. ఎస్ఎఫ్ఐ అధ్యయనం పోరాటం లక్ష్యాలతో స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం ఆశయం కొరకు 1970 నుండి నాటి వరకు విద్యారంగ సమస్యల పట్ల రాజులేని పోరాటం చేస్తుందన్నారు దేశంలో అందరికీ విద్య ఉచితంగా అందించాలని పేద ప్రజల విద్యార్థుల ముందుండి పోరాడుతుందన్నారు అందరికీ శాస్త్రీయ విద్యా విధానం అందాలని కోరుతుందన్నారు ఈ మహాసభలు విజయవంతం కావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు రవి నాయక్, ప్రజా సంఘ నాయకులు సీతారాములు ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు జగన్ గిరిజన సంఘం నాయకులు పాపానాయక్ వేములపల్లి మండల కార్యదర్శి సంపత్ పాల్గొన్నారు

## తొండి మాటలతో రైతులను మోసం చేయటం

# రాష్ట్ర ప్రభుత్వానికి తగదు

- ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా
- తొండి మాటలతో రైతులను మోసం చేయటం రాష్ట్ర ప్రభుత్వానికి తగదు
- పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు

**గరిడేపల్లి నవభూమి:** కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలలో, రైతు భరోసా గాని, రుణమాఫీ గాని,పూర్తిగా రైతులందరికీ అమలు చేయకుండా, అమలు చేసినట్లుగా తొండి మాటలు చెప్పటం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఈరోజు గరిడేపల్లి మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అమలు చేయక పోవడం వలన ఇంకా కొన్ని వేల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని,అయినా కూడా రుణమాఫీ పూర్తి చేసినట్టుగా చెప్పుకోవడం, అలాగే రైతు భరోసా పైసలను తాను అధికారంలోకి వచ్చిన తర్వాత పోయిన వానాకాలం ఒక కారు అందరి రైతులకు కూడా రైతు భరోసా వేయలేదని, వేసంగి కారుకి కేవలం మూడున్నర ఎకరాల రైతుల వరకే రైతు భరోసా వేసి మిగతా రైతులకు వేయకుండా మోసం చేసినారని, ఇప్పుడు కేవలం స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలని ఉద్దేశంతో రైతుబంధు వేస్తున్నారని పాలకులకు ఇది తగదని, పాలకులకు ఒక స్పష్టమైన విధానం వుండాలని,చేస్తే చేస్తమనాలి తప్ప, ఆశలలో ఉంచటం మంచిది కాదని, రుణమాఫీ లో రెండు లక్షలు పైన తీసుకున్న పై పైసలు చెల్లిస్తే ప్రభుత్వం వెంటనే వారి అకౌంట్ లలో రెండు లక్షలు జమ చేస్తామని సాక్షత్ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు చెప్పిన మాటలు కూడా అమలు కాలేదని, రైతులు కూడా మీరు రుణమాఫీ చేస్తామన్న రెండు లక్షలు రూపాయలు మాత్రమే అడుగుచున్నారు తప్ప వేరే ఏ గొంతెమ్మ కోర్కెలు కోరటం లేదని ఆయన అన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా, రుణమాఫీ 2 లక్షల రూపాయలు వరకు చేసి,అలాగే యాసంగి ఎవరికైతే రైతులకు రైతు భరోసా వేయలేదో, వారందరికీ రైతు భరోసా పైసలను వారి ఖాతాలలో జమ చేసిన తర్వాత తాము ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చినామని చెప్పుకుంటే బాగుంటుందని, దానిని ప్రజలు రైతులు కూడా హర్షిస్తారని ఆయన అన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్క గ్యారెంటీ ని పూర్తిగా అమలు చేయలేక చతికల పడటం బాధాకరమని, గత పాలకులు అప్పులు చేయటం వల్ల మేము ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేక పోతున్నామని చెప్పుకోవడం ఇంకా బాధాకరమని, ఎన్నికల సమయంలో రాష్ట్ర రాష్ట్ర ఆదాయం, అప్పుల పై అవగాహన లేకుండా వాగ్దానాలు ఎలా చేశారని ఆయన ప్రశ్నించారు.ఇప్పటికైనా ప్రజలకిచ్చిన 6 ఆరు గ్యారంటీలను అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు, కుందూరు వెంకటరెడ్డి,పోకల ఆంజనేయులు, నర్సింహారావు,తిరపయ్య,పంగ సైదులు, ఈశ్వరా చారి, షైక్ నబిసాహెబ్, పీరిసాహెబ్, వెంకటేశ్వర్లు, అచ్చయ్య, ఎంకన్న, తదితరులు పాల్గొన్నారు.




## ఆడపిల్లలు విద్యనభ్యసిస్తుంటే, ఉన్నత విద్యలో ఉంటే బాల్య వివాహాలు కావు

### ఐసిడిఎస్ పిఓ రేఖల మమత








**మిర్యాలగూడ నవభూమి, జూన్ 23:-** బాలికలు నిరంతరాయంగా విద్యనభ్యసిస్తుంటే, ఉన్నత విద్యా కొనసాగిస్తే బాల్య వివాహాలు కావు అని ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణ పరిధిలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల, జూనియర్ కాలేజీలో బాలల చట్టాలపై, సమస్యలపై బాల్యవివాహాలపై ఫోక్సో చట్టం పర్సనల్ హైజినిక్ న్యూట్రిషన్, బాలల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పిఓ మమత మాట్లాడుతు బాల్యవివాహాలు జరగడానికి ముఖ్య కారణం పేదరికం కాదు పిల్లలకు చదువు పట్ల ఆసక్తి లేకపోవడమన్నారు. పిల్లలు ఎప్పుడైతే చదువుపై శ్రద్ధ చూపుతూ ముందుకు వెళ్ళిపోతారో బాల్యవివాహం కాదన్నారు. అలాగే పిల్లలు చరవానికి ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు దానికి దూరంగా ఉండాలని స్కూల్ డ్రాప్ ఔట్ కాకుండా ఉండాలని అలాగే బాలికలకు సేఫ్ టచ్ అన్ సేఫ్ టచ్ గురించి వివరించారు. ఎవరైనా ఇబ్బంది పెట్టినట్లయితే భయపడకుండా కుటుంబసభ్యులకు లేదా టీచర్స్ తెలియచేయాలని వివరించారు. కార్యక్రమంలో పరిరక్షణ విభాగం లీగల్ ఆఫీసర్ యం వేంకట సింహ , స్కూల్ అసిస్టెంట్ స్రవంతి, మిర్యాలగూడ కే.నాగమణి, సూపర్వైజర్, మహిళా శిశు సంక్షేమ శాఖ, ప్రమీల , హెల్త్, సూపర్ వైజర్, టిజిఎంఆర్ఎస్జెసీ ప్రిన్సిపాల్ అరుణకుమారి, స్టాఫ్ నర్స్ కోటేశ్వరి, స్టాఫ్ ఏఎన్ఎం యం.శాంత అంగన్వాడీ టీచర్స్ నర్మద సువర్ణ పిల్లలు పాల్గొన్నారు.


## నమ్మించి నట్టేట ముంచిన చిట్టీల వ్యాపారి

### 70 మంది సభ్యుల రూ.4 కోట్లతో ఫరారు

### పోలీసులను ఆశ్రయించిన బాధితులు



**మిర్యాలగూడ నవభూమి, జూన్ 23:-** చిట్టీలు సమర్ధవంతంగా నిర్వహిస్తున్నట్టు మంచివాడిగా అందరిని నమ్మించాడు చిట్టిల వ్యాపారం మొదలుపెట్టాడు, మిర్యాలగూడలో కోట్లకు ముంచి పరారైన చిట్టీల వ్యాపారి. కొంతకాలం సక్రమంగా చెల్లింపులు చేసి నమ్మించాడు. అదును చూసి నమ్మిన వారిని నట్టేట ముంచి కోట్ల రూపాయలు కొల్లగొట్టి రాత్రికి రాత్రే కుటుంబంతో సహా ఇంటికి తాళం వేసి పరారైన ఓ ప్రైవేటు చిట్టీల వ్యాపారి. దీంతో బాధితులు లబోదిబోమంటూ సోమవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు చేరారు.నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్ కు చెందిన కటకం సైదిరెడ్డి గత 15ఏళ్లకు పైగా చిట్టిల వ్యాపారం సాగిస్తున్నాడు. స్థానికులతో మంచి సంబంధాలు ఏర్పాటు చేసుకొని చిట్టిల వ్యాపారం మొదలుపెట్టాడు. 70 మందికి పైగా సభ్యులను ఏర్పాటు చేసుకొని రెండు లక్షల నుంచి 10 లక్షల వరకు చిట్టీలు నడుపుతూ కొంతకాలంగా సక్రమంగా చెల్లింపులు చేస్తూ వస్తున్నాడు. గత కొద్ది నెలలుగా చిట్టీలు పాడిన సభ్యులకు డబ్బులు చెల్లించక కాలయాపన చేశాడు. ఇంటికి వెళ్లిన లేకపోవడం సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో అనుమానం వచ్చిన బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ఇది తెలిసిన చిట్టీల వ్యాపారి కటకం సైదిరెడ్డి రాత్రికి రాత్రే ఇంటికి తాళం వేసి కుటుంబంతో సహా ఉడాయించాడు. మొత్తం మీద 70 మంది సభ్యుల నుండి మూడు కోట్లకు పైగా వసూలుచేసి పరారైనట్లు తెలుస్తుంది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు చిట్టీల వ్యాపారి సైదిరెడ్డి వేటలో ఉన్నారు.







## జూదం ఆడుతూ పట్టుబడిన పేకాట రాయుడులు

**చేగుంట జూన్ 24 నవభూమి** జూదం, పేకాట, డ్రగ్స్ కుటుంబ వ్యవస్థలను చిన్నభిన్నం చేస్తున్న వాటి పై మెదక్ జిల్లా ఎస్పీ. శ్రీ. డి. వి శ్రీనివాస రావు ఐపిఎస్ ప్రత్యేక దృష్టిని సరించారు. చిట్టొజిపల్లి గ్రామ శివారులో బొమ్మ బోడుసు (జూదం) ఆడుతున్న వారి పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి..నిందితుల పట్టివేత..మెదక్ జిల్లా ఎస్పీ. శ్రీ.డీ.వీ.శ్రీనివాస రావు ఐపీఎస్ ఆదేశాల మేరకు చేగుంట మండలలోని చిట్టొజిపల్లిలో బొమ్మ బోడుసు (జూదం) ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఈ రోజు టాస్క్ఫోర్స్ పోలీసులు రైడ్ నిర్వహించారు. రైడ్ చేయగా బొమ్మ బోడుసు (జూదం) ఆడుతున్న 7 గురిని అదుపులోకి తీసుకోవడం జరిగింది.ఆటలో పాల్గొన్న వారి పై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి 44,225/- రూపాయల నగదు స్వాధీనం చేసుకొని చేగుంట పోలిస్ స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ శ్రీ.డి. రాజా రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ...ముఖ్యంగా యువత ఇలాంటి ఆన్ లైన్ జూదం, క్రికెట్ బెట్టింగ్ లు ఆడుతూ అత్యాశకు పోయి జీవితాలు పాడుచేసుకోవద్దు, ఆర్థికంగా నష్ట పోవడంతో పాటు, కేసులు నమోదయ్యితే ఉద్యోగ అవకాశాలు, ఇతర అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని కాబట్టి ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకూడదని తెలియజేశారు.పేకాట, ఆన్ లైన్ మట్కా, జూదం, క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడే వారి సమాచారం తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతాము అని జిల్లా ఎస్పీ గారు తెలియచేశారు.ఈ టాస్క్ లో పాల్గొన్న వారు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ శ్రీ. డి.రాజా రెడ్డి పిసిలు నాగరాజు, దత్తు, చిట్టిబాబు, %ఎష్ట్ర%.ప్రశాంత్, బి.ప్రశాంత్, ఆంజనేయులు పాల్గొన్నారు

## సభ్యులుగా చేరి లక్కీడ్రాలో కార్లు, బైకులు

### ఏవీ ఇవ్వకుండా రూ. 3.9కోట్లకు కుచ్చు టోపీ

### పోలీసు స్టేషన్‌కు పంచాయతీ







**మిర్యాలగూడ నవభూమి, జూన్ 23:-** ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకున్నారు. నెల నెల లక్కీ డ్రా పేరిట విలువైన బహుమతులను ఆశ చూపారు. ఊరూరా ఏజెంట్లను పెట్టుకుని మరి కోట్ల రూపాయలు కొల్లగొట్టటమే టార్గెట్ గా పెట్టుకున్నారు. డ్రా పూర్తయిన వాయిదాలు చెల్లించిన సభ్యులకు వస్తువులు ఇవ్వకుండా శఠగోపురం పెట్టారు ముగ్గురు. వారి ఉచ్చులో చిక్కి మోసపోయిన బాధితులు న్యాయం చేయాలంటూ పోలీసులు చుట్టు తిరుగుతున్నారు.నల్గొండ జిల్లా మిర్యాలగూడ కు చెందిన కె.కోటేశ్వరరావు, కే.నరేష్, బి.శ్రీనివాస్ అనే ముగ్గురు వ్యక్తులు పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఆర్కే ఎంటర్ ప్రైజెస్ పేరిట దుకాణం తెరిచారు. అదృష్టం బాగుంటే లక్కీ డ్రాలో విలువైన కార్లు, బైక్లు, బంగారు నగలు అన్ని మీవేనంటు ఊదరగొట్టారు. 15 నెలల కాలపరిమితి నెలకు వెయ్యి ప్రతి నెల లక్కీ డ్రాలో మీరే విజేతలని పదిమంది ఏజెంట్ల ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రచారం చేశారు. మొత్తం మీద 2,600 మందిని సభ్యులుగా చేర్చుకున్నారు. మొదట కొంతమందికి గిఫ్టులు అందించి నమ్మించారు. ఆ తర్వాత టార్గెట్ రీచ్ కాగానే బోర్డు తిప్పేసి పత్తా లేకుండా పోయారు. మొత్తం మీద ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా లక్కీ డ్రా పేరిట అమాయక ప్రజల నుండి (రూ.3.90కోట్లు)మూడు కోట్ల, తొంభై లక్షలకు పైగా కొల్లగొట్టినట్టు తెలిసింది. డ్రా ముగిసి 6 నెలలు అవుతున్న గెలిచిన గిఫ్టులు రాకపోవడంతో మోసపోయామని గ్రహించిన ఏజెంట్లు, సభ్యులు న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించారు. పోలీసుల అదుపులో ఉన్న సదరు కేటుగాళ్లు రాజకీయ పలుకుబడితో బాధితులతో రాజీ చేసుకునే ప్రయత్నంలో ఉన్నట్టు తెలుస్తుంది.


## ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ దాతలు వడ్డేపల్లి సునీతా దేవి

### సారంగపాణి దంపతులకు ఘన సన్మానం



**మహబూబాబాద్ టౌన్ జూన్ 23, నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ఉద్యమ మార్గదర్శి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకుని జూన్ 21న మహబూబాబాద్ బస్టాండ్ సమీపంలో ఆయన విగ్రహాన్ని కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ విగ్రహాన్ని తమ సొంత ఖర్చుతో తయారు చేయించి అసోసియేషన్‌కు విరాళంగా అందించిన వడ్డేపల్లి సునీతా దేవి %-% సారంగపాణి దంపతులను జూన్ 22న జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు.ఈ సభకు ఎన్. వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించగా, గౌరవాధ్యక్షుడు డాక్టర్ డోలి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాన్ని ప్రజల మధ్యకు తీసుకురావడం వడ్డేపల్లి దంపతుల ఔదార్యానికి, సాంప్రదాయ విలువలకు, తెలంగాణ స్ఫూర్తికి ప్రతీకనీ, వారు తమ సొంత ఖర్చుతో ఈ విగ్రహాన్ని శిల్పకళా నైపుణ్యంతో తయారు చేయించి, ఎలాంటి ప్రచార ఆశలు లేకుండా వాకర్స్ అసోసియేషన్‌కు అందించడం నిస్వార్థ సేవకు ఉదాహరణని, అంతేకాక, వారు స్థాపించిన విద్యాసంస్థల ద్వారా మహబూబాబాద్ పరిసర ప్రాంతాల్లోని గిరిజన, దళిత, పేద వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, సమాజంలో విద్యా సమానత్వాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారని, వారి సేవా తత్పరత, దాతృత్వ గుణం ఈనాటి యువతకు స్ఫూర్తిదాయకం అని ఆయన ప్రశంసించారు.ఈ సందర్భంగా నలంద విద్యాసంస్థల డైరెక్టర్ డోలి సాధన, శంతన్ రామరాజు, కోట సుధాకర్, ఉద్యమకారులు మహమ్మద్ ఫరీద్, గుగ్గిళ్ల పీరయ్య, వహీద్, కుల సంఘాల నాయకులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మయ్య, విష్ణువర్ధన్, మైస నాగయ్య, మైస శ్రీనివాస్, పెద్ది వెంకన్న, మద్దెర్ల రాజన్న, తోడేటి వెంకన్న, డోలి జగదీష్, మధుసూదన్ రావు, పరమేశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి,ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**పాపన్నపేట-నవభూమి:** పురుగు మందు సేవించి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మల్లంపేట గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది.ఏఎస్సై తుక్కయ్య కథనం మేరకు వివరాలు... గ్రామానికి చెందిన చింతకుంట గంగయ్య(46) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.ఇటీవల కొంతకాలంగా ప్రతి నిత్యం మద్యం సేవిస్తున్నాడు.ఈనెల 15న సాయంత్రం మద్యం సేవించి ఇంటికి వచ్చాడు.రోజు మద్యం సేవిస్తే ఎలా అని భార్య అనడంతో మనస్తాపం చెందిన అతను అదే రోజు మద్యంలో పురుగు మందు కలిపి సేవించాడు.ఇంటికి వచ్చి వాంతులు చేసుకున్నాడు.ఇంట్లో వారు అడిగిన ఏమీ చెప్పలేదు.ఈనెల 19న చికిత్స నిమిత్తం మెదక్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం గాంధీకి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.కూతురు భవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## డ్రగ్స్ మహమ్మరిని నిర్మూలిద్దాం...

# భావితరాలకు మంచి భవిష్యత్తుని అందిద్దాం




**సిరిసిల్ల జూన్ 23 నవభూమి బ్యూరో** జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్.,డ్రగ్స్ నిర్మూలనకోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి.ప్రతి విద్యార్థి,యువత యాంటీ డ్రగ్ సోల్జర్ మారాలి.మాదకద్రవ్యాల దుర్వినియోగం - అక్రమ రవాణా అవగహన వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలో 2%ఎ% రన్.జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాధకద్రవ్యాల నిర్మూలనపై నిర్వహించిన 2%ఖ% రన్ కు భారీ స్పందన.ఉత్సాహంగా పాల్గొన్న చిన్న,పెద్ద,యువతి,యువకులు, విద్యార్థిని విద్యార్థులు,పోలీస్ అధికారులు,సిబ్బంది.మాదకద్రవ్యాల దుర్వినియోగం-అక్రమ రవాణా అవగహన వారోత్సవాల సందర్భంగా డ్రగ్-రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు,యువత/విద్యార్థులతో కలసి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు నిర్వహించిన 2%ఎ% రన్.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ...డ్రగ్స్ నిర్మూలనకోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై డ్రగ్స్ మహమ్మరిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్తు అందిద్దామని పిలుపునిచ్చారు.యువత గంజాయి లాంటి మత్తుపదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని,చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు నడుచుకోవాలని తెలిపారు.ప్రతి విద్యార్థి,యువత యాంటీ డ్రగ్ సోల్జర్ గా మారి మాధకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు.సమాజంలో మాదక ద్రవ్యాలు సమూలంగా నిర్మూలించటలో యువత,ప్రజలు పోలీసువారికి సహకరించుటలో కీలక పాత్ర పోషించాలని కోరారు.మాదకద్రవ్యాల దుర్వినియోగం-అక్రమ రవాణా అవగహన వారోత్సవాలలో భాగంగా జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మాధకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై పెద్దఎత్తున కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు,యువతకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ఐ ఎం అంటి డ్రగ్ సోల్జర్ అని ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద ఫొటోస్ దిగిన విద్యార్థులు,యువత అధికారులు.అనంతరం ర్యాలీ కి వచ్చిన విద్యార్థులతో..“నేను మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీలక భాగ్యస్వామి అవుతానని, డ్రగ్స్ వాడటం వలన కలిగే దుష్పరిమానాల గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండి నాతోపాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మిన, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తానని, డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తానని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.”గంజాయి లాంటి మత్తుపదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్ బ్యూరో నెంబర్ 8712671111 కి లేదా డయల్100 లేదా మీ పరిధిలో ఉన్న పోలీస్ వారికి సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుదన్నారు.ఈకార్యక్రమంలో సి.ఐ లు మొగిలి, నాగేశ్వరరావు, నటేష్,మధుకర్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ రవి,ఆర్.ఐ లు మధుకర్, రమేష్, ఎస్.ఐ లు కిరణ్ కుమార్, రామ్మోహన్, శ్రీకాంత్, లక్ష్మణ్, శ్రీనివాస్, ఆర్.ఎస్.ఐ రాజు, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్‌హెచ్‌జీ సభ్యులకు

# సిరిసిల్ల చీరల పంపిణీ గర్వకారణం

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- నేతన్నల, రైతన్నల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- నేత కార్మికులకు లక్ష రూపాయల వరకు రుణాలు మాఫీ
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్





**సిరిసిల్ల జూన్ 23 నవభూమి బ్యూరో** రాష్ట్రంలోని ఎస్.హెచ్.జీ ( మహిళా సంఘాల సభ్యులు)లకు ఇందిరా మహిళా శక్తి కింద సిరిసిల్లలో సిద్ధం చేస్తున్న చీరలు పంపిణీ చేయనుండడం గర్వకారణమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.మహిళా సంఘాల సభ్యులు ఆత్మగౌరవంతో కట్టు కునేలా నాణ్యమైన చీరలు సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సిరిసిల్ల పట్టణంలోని ఇందిరానగర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి చీరల నాణ్యతను పరిశీలించారు. అనంతరం చీరల ఉత్పత్తుల సేకరణ కార్యక్రమంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా లిప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ,లి నేతన్నల, రైతన్నల సంక్షేమం ఎజెండాగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయలను వానాకాలం పంట పెట్టుబడి క్రింద రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు. నేతలను సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కలెక్టర్ నుంచి చేనేత జౌళి శాఖ మంత్రి, ముఖ్యమంత్రి వరకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని అన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు పెండింగ్ బకాయిలను కూడా తమ ప్రజా ప్రభుత్వం పూర్తి స్థాయిలో చెల్లించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ రంగంలో తయారయిన ప్రతి బట్ట ఆర్డర్ చేనేత కార్మికులకు అందిస్తున్నామని, డబ్బుకు వెనకాడకుండా కమిటి వేసి మహిళలకు మెరుగైన చీరలు అందించేలా ప్రభుత్వం నిర్ణయించి, ఆర్డర్ ను ప్రభుత్వం చేనేత కార్మికులకు అందించిందని గుర్తు చేశారు. రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు సిరిసిల్లలో తయారుచేసిన ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేయడం గర్వకారణమని పేర్కొన్నారు.చేనేత కార్మికులకు, ఆసాములకు చేతి నిండా పని కల్పించడంలో ప్రభుత్వానికి ఆత్మసంతృప్తి ఉందని అన్నారు.చేనేతలకు ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ చేసిందని, నూలు సబ్సిడీ బకాయిలను ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. మహిళల ఆత్మగౌరవం పెంచేలా మంచి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.4 కోట్ల 30 లక్షల మీటర్ల చీరల ఉత్పత్తి లక్ష్యం ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలని అన్నారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. విద్యుత్ బకాయిల సమస్య కూడా పరిష్కరించుకున్నామని అన్నారు. నేత కార్మికులను, పవర్ లూమ్ రంగానికి కాపాడే ఉద్దేశంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రజల దశాబ్దాల కల నూలు డిపో ఏర్పాటు చేశామని అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ధార్మిక కార్మిక క్షేత్రంగా నిలిచిపోతుందని అన్నారు. వేములవాడ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రాష్ట్ర బడ్జెట్ లో ఇప్పటి వరకు 150 కోట్ల రూపాయలను వేములవాడ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిందని అన్నారు.47 కోట్ల 98 లక్షల రూపాయల కలెక్టర్ ఖాతాలో జమ చేసే అభివృద్ధి పనులు వేగవంతం చేశామని అన్నారు. ఆలయ అభివృద్ధికి రాజన్న అనుమతి లభించిందని, 76 కోట్లతో ఆలయం 4 ఎకరాలకు విస్తరణ పనులు టెండర్లు పిలిచామని అన్నారు.పద్మశాలి భవన్ కు ప్రభుత్వం 5 కోట్ల, 3 కోట్ల రూపాయల సంఘాల నుంచి సేకరించి నిర్మించేలా ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. అనంతరం లికలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,లి సిరిసిల్ల చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన చీరల ఆర్డర్ ను సకాలంలో పూర్తి చేసి అందించాలని తెలిపారు. జూన్ నెలాఖరు నాటికి సగం ఆర్డర్ డెలివరీ పూర్తి చేయాలని, చేనేత కార్మికులకు అవసరమైన నూలు వేములవాడ డిపో నుంచి తరపున అవుతుందని, కార్మికులు అందించిన చేనేత చీరలను ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులకు పంపిణీ చేస్తుందని, చీరల ఆర్డర్ తరపున పూర్తి చేసిన వెంటనే ప్రభుత్వం సంబంధిత నిధులను విడుదల చేస్తుందని అన్నారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అందించిన చీరల ఆర్డర్ ను చేనేత కార్మికులంతా విజయవంతంగా పంపిణీ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కే కే మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, చేనేత జౌళి శాఖ జేడీ వెంకటేశ్వర్ రావు, ఏడీ రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటుపై ప్రభుత్వ కపట ప్రేమ:

# టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్ఠి రమేష్




**మహబూబాబాద్ టౌన్ జూన్ 23, నవభూమి ప్రతినిధి:** తెలంగాణలోని ప్రతి జిల్లాకు 10 పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేస్తానని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం వాటిని పక్కనపెట్టి 12 జిల్లాలకు మాత్రమే 210 పాఠశాలలను ఏర్పాటు చేయడం సహేతుకం కాదని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్ )మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బలాష్ఠి రమేష్ అన్నారు. నెల్లికుదురు మండల శాఖ అధ్యక్షులు ఎడెల్లి యాకయ్య అధ్యక్షతన జరిగిన సబ్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, మహబూబాబాద్ జిల్లాలో 42 శాతంపైగా గిరిజన ఉన్నటువంటి ప్రాంతంలో కూడా ఒక్క పూర్వ ప్రాథమిక పాఠశాలకు కూడా అనుమతి ఇవ్వకపోవడం ప్రభుత్వ కపట ప్రేమని తెలియజేస్తోందని, పత్రికల కథనాల ప్రకారం యూకేజీ నుండే పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభిస్తానని చెప్పడం పూర్వ ప్రాథమిక విద్య పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని తెలుస్తుందన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో నర్సరీ నుండి ఎల్కేజీ ,యూకేజీలు ప్రారంభించి ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని కోరారు .ఆర్థిక సంఘం 2025 సూచనల మేరకు పదవి విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికుల కుటుంబాలకు డి ఏ గాని పిఆర్సీ వర్తింపక చేయకపోవడం అన్యాయమని,పెన్షనర్ల కుటుంబాలకు డిఏ ,పిఆర్సీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు .తెలంగాణ పబ్లిక్ స్కూల్, తెలంగాణ ఫౌండేషన్ స్కూల్ ల ఏర్పాటు స్థానంలో ,ఉన్న పాఠశాలలను అభివృద్ధి పరచాలని, పాఠశాల పిల్లల సంఖ్య తగ్గడానికి ఉపాధ్యాయుల మీదనే బాధ్యత నెట్టకుండా దానికి తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులు కూడా బాధ్యత వహించాలని కోరారు .జిల్లా కార్యదర్శి సంఘ శ్రీనివాస్ మాట్లాడుతూ 2020 నుండి ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న బిల్లులన్నింటినీ వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కొత్త వెంకటేశ్వర్లు, మండల శాఖ సబ్ కమిటీ సభ్యులు పద్మావతి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## పాపన్నపేటలో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**పాపన్నపేట-నవభూమి:** జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పాపన్నపేట మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ పాపన్నపేట మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారి శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ గురించి వివరించారు. కాశ్మీర్ కోసం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఎన్నో పోరాటాలు చేశారన్నారు. దేశవ్యాప్తంగా అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి తన ప్రాణాలు అర్పించిన గొప్పవ్యక్తి ముఖర్జీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బికొండ రాములు, సుధాకర్, నారాయణ, శంకరయ్య బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు నరేష్ పాపన్నపేట మాజీ సర్పంచ్ ఇమ్మానియేల్ మండల ప్రధాన కార్యదర్శి నాగభూషణం ఉపాధ్యక్షులు మల్లేష్, కోళ్ల మల్లేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు వడ్లభాగేష్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు గౌస్, కిసాన్ మోర్చా అధ్యక్షులు లక్ష్మణరావు, బీజేవైఎం శ్రవణ్ మరియు మండల నాయకులు ఏసు, వినోద్, సంగమేశ్, విట్టల్ మహేష్, సాయి, రమేష్ కనుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## డిఈఓ అబ్దుల్ గనికి వినతి పత్రం అందజేసిన టిఎస్‌యుటిఎఫ్ నాయకులు



**వీపనగండ్ల జూన్ 24 నవభూమి** వేతనాలు చెల్లించడం జాప్యం జిల్లాలో పనిచేస్తున్న కేజీబీవీ సిబ్బందికి ,2008 డీఎస్సీ ఉపాధ్యాయులకు వేతనాలు వెంటనే చెల్లించాలని టిఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఎస్ . రవి ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య డిమాండ్ చేశారు. డి ఈ ఓ కార్యాలయంలో డి ఈ ఓ అబ్దుల్ ఘనికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ,,, ప్రభుత్వము నిధులు మంజూరు చేసినప్పటికీ జిల్లా కార్యాలయంలో జరుగుతున్న జాప్యం కారణంగా వేతనాలు చెల్లించడంవలో జరుగుతుందని వారు ఆరోపించారు. అదేవిధంగా ఉపాధ్యాయుల సర్దు బాటులో సీనియర్, జూనియర్ నిబంధనలను పాటించాలని వారు. సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఉపాధ్యాయులకు సిసిఎల్ మంజూరు చేయాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బి.వెంకటేష్,టి.తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల డిప్యూటీషన్‌ను వెంటనే రద్దు చేయాలని తహశిల్దార్‌కు వినతి పత్రం

### అందజేసిన ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎం ఆది

### విద్యార్థుల కోసం ఆందోళన ఉధృతం చేస్తాం

**వీపనగండ్ల జూన్ 24 నవభూమి** వీపనగండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో డిప్యూటేషన్ల పద్ధతిలో వెళుతున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు మహిపాల్ రెడ్డి, సాంఘిక శాస్త్ర ఇంద్రయ్య ఉపాధ్యాయుల డిప్యూటేషన్లను తక్షణమే రద్దు చేయాలని వీపనగండ్ల మండల కేంద్రంలోని తహశిల్దార్ కార్యాలయం ముందు విద్యార్థులు,ఎస్ఎఫ్ఐ నేతల బయటాయించి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం ఆది మాట్లాడుతూ,,, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుకోవడం కోసం బడిబాట కార్యక్రమాలు నిర్వహిస్తుండగా మరోపక్క ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులకు పాఠాలు బోధించకుండా డిప్యూటేషన్ పై తమకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలలోకి వెళ్లేందుకు ప్రయత్నం ప్రయత్నం చేయడం సబబు కాదని అన్నారు. డిప్యూటీ ల పైన వెళ్లే ఉపాధ్యాయులకు మద్దతుగా జిల్లా విద్యాశాఖ అధికార యంత్రాంగం వత్తాసు పలకడం సబబు కాదని విద్యార్థుల జీవితం నాశనం చేయొద్దని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన జిల్లా విద్యాశాఖ అధికారులు డిప్యూటేషన్ల పై వెళ్తున్న టీచర్లకు వత్తాసు పలుకుతూ పైరవీకారులకు సహకరించడం సిగ్గుచేటు అని విమర్శించారు. ప్రభుత్వ విద్య అధికారులు ప్రభుత్వ బడులను నిర్వీర్యం చేయడమే కాకుండా మూతపడే విధంగా విద్యాశాఖ అధికారులు ప్రయత్నాలు ఇందుకు నిదర్శనం టీచర్ల డిప్యూటేషన్ల పద్ధతి అని విమర్శించారు. జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు స్పందించి ఉపాధ్యాయుల డిప్యూటేషన్లను రద్దు చేయాలని తహశిల్దార్ వరలక్ష్మికి వినతి పత్రం అందజేసిన విద్యార్థులు,ఎస్ఎఫ్ఐ, సిపిఎం నాయకులు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎం.రామకృష్ణ, నాయకులు నవీన్, డివైఎఫ్ఐ నాయకులు లక్ష్మణ్,ఈశ్వర్, ప్రజా సంఘాల నాయకులు ఆశన్న,వెంకటేశ్వర గౌడ్, సిహెచ్.వెంకటయ్య,రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.







# లయన్స్ క్లబ్ మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు

**రామగిరి, జూన్ 23 నవభూమి న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ మరియు రేకుర్తి కంటి హాస్పిటల్ కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో కల్వచర్ల గ్రామ పరిధిలోని గోకుల్ నగర్ నందు గల యాదవ సంఘం భవనం లో డైరెక్టర్ లు మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ సహకారంతో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో 55 మంది పాల్గొనగా టెక్నీషియన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి 25 మందిని ఆపరేషన్ కోసం ఎంపిక చేయగా వారిని ఉచిత బస్ సౌకర్యం కల్పించి కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపడం జరిగింది. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని , భవిష్యత్తులో మరిన్ని కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి సహకరించిన లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ చారిటబుల్ డాక్టర్ భాస్కర్ మడేకర్ ఐ హాస్పిటల్ రేకుర్తి వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారానికి ప్రత్యేక కృతజ్ఞతలు క్లబ్ అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కళాధర్ రెడ్డి,డైరెక్టర్ మేకల మారుతి యాదవ్,క్లబ్ సభ్యులు పరంకుశం శ్రీనివాస చారి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# రెడ్యాల పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప టీషర్టు, టై-బెల్ట్‌ల పంపిణీ






**మహబూబాబాద్ టౌన్ జూన్ 23, నవభూమి ప్రతినిధి:** మండలంలోని రెడ్యాల ప్రాథమికోన్నత పాఠశాలలో జూన్ 23న చక్రి జన్మదినాన్ని పురస్కరించుకుని తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా, స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏకరూప టీషర్టు, టైలు, బెల్ట్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రూ.25,000 విలువైన యూనిఫామ్‌లను 80 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు పాక రాజేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,స్ఫూర్తి ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులపై చూపుతున్న ఔదార్యం ప్రశంసనీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థులకు ఉత్తమ ఉత్తేజాన్ని అందిస్తాయని అన్నారు. మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డు మాజీ చైర్మన్ సామ వెంకటరెడ్డి మాట్లాడుతూ, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి తమ పిల్లలను చేర్పించాలని కోరుతునాన్నని, భవిష్యత్తులో ఈ పాఠశాల అభివృద్ధికి నా వంతు సహకారం తప్పక అందిస్తానని తెలిపారు. స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు బుధవారం, శనివారం రోజుల్లో వేసుకునేలా ప్రత్యేక టీషర్టు, టై%-%బెల్ట్‌లు అందించడానికి ఈ కార్యక్రమం చేపట్టామని, విద్యార్థుల్లో గౌరవం, క్రమశిక్షణ పెంచుతూ, ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఉండేలా చేయాలన్నదే మా లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కంబాలపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు జి. ఉప్పలయ్య, స్ఫూర్తి ఎడ్యుకేషన్ కోశాధికారి ఆకుల శ్రీకాంత్, తెలంగాణ సాంస్కృతిక కళాబృందం అధ్యక్షులు కొలిశెట్టి సత్యనారాయణ, ఉపాధ్యాయులు సరిరాం విజయ, రజిత, ఉమ, శివ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి పట్టణ ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ , స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం

### అందజేసిన సిటిజన్ రైట్స్ ఫోరం అధ్యక్షులు డి.రవిప్రసాద్



**వీపనగండ్ల జూన్ 24 నవభూమి** వనపర్తి పట్టణ కేంద్రంలోనీ ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ లేదా స్పీడ్ బ్రేకర్లు వెంటనే ఏర్పాటు చేయాలని సిటిజన్ రైట్స్ ఫోరం అధ్యక్షులు డి.రవిప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు గంధం పరంజ్యోతి జిల్లా సంబంధిత అధికారులను కోరారు. వనపర్తి జిల్లాలోని వివిధ మండలాల,గ్రామాల నుండి అనేకమంది వాహనదారులు వారి అవసరాల దృష్ట్యా జిల్లా కేంద్రానికి వస్తూ పోతూ ఉంటారు. ఈ నేపథ్యంలో వనపర్తి లోని రాజీవ్ చౌక్ , అంబేద్కర్ చౌక్ , పొట్టి శ్రీరాములు చౌరస్తా, గాంధీ చౌక్, వివేకానంద చౌరస్తా, భగీరథ చౌరస్త లలో ట్రాఫిక్ సిగ్నల్స్ , స్పీడ్ బ్రేకర్లు లేక పోవడంతో కొందరు వాహనదారులు అతివేగంగా,అడ్డగోలుగా వాహనాలను నడపడం ద్వారా అనేకమంది ప్రజలు భయభ్రాంతులకు గురవుతూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటున్నారు. అంతేకాకుండా పట్టణంలోని వ్యాపార సముదాయాల ముందు రోడ్లపై బైకులను అస్తవ్యస్తంగా పార్కింగ్ చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తా ఉన్నారు .కాబట్టి అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ సమస్యను పరిష్కరించి ప్రజలకు సహకరించాలని సిటిజన్ రైట్స్ ఫోరం అధ్యక్షులు డి.రవిప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు పరంజ్యోతి సంబంధిత అధికారులను కోరారు.

# బాధిత కుటుంబానికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత

### అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్




**పాలకుర్తి నవభూమి జూన్ 23** జనగామ జిల్లా పాలకుర్తి మండలం వావిలాల గ్రామానికి చెందిన,పొన్నం అజయ్ కుమార్ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా,బాధిత కుటుంబ సభ్యులను అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు సోమవారం పరామర్శించి ట్రస్ట్ తరపున సహాయ సహకారాలు అందిస్తామని ధైర్యం చెప్పి బియ్యం,కూరగాయలు, నిత్యావసరాలను ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్ లు అందజేశారు. ఈ కార్యక్రమానికి తోడ్పాటు అందించిన మెడిద రాజేంద్రప్రసాద్ (సోల్జర్) కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి, ట్రస్ట్ ప్రతినిధులు తాళ్ళపల్లి రత్నాకర్ పెండ్లి భాస్కర్ పిట్టల శ్రీనివాస్ మరియు మృతుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జులై 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరాలి




**వీపనగండ్ల జూన్ 24 నవభూమి** వీపనగండ్ల మండల కేంద్రం లో ఎస్సీ కాలనీ అంబేద్కర్ భవనం లో ఎమ్మార్పీఎస్, అనుబంధ విభాగాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఎం.ఎస్.ఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి పరుశరాముడు మాదిగ అధ్యక్షతన నిర్వహించగా జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ జంగయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మీసాల నాగరాజు మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ,,, ఎమ్మార్పీఎస్ మాదిగల కోసమే ఏర్పాటు చేసిన,మాదిగల వరకే పరిమితం కాలేదని సమాజంలో పీడింపబడుతున్న ప్రతివర్గం పక్షాన నిలబడి తన పోరాటాలను నిర్వహించిందని గుర్తు చేశారు. పాలకులు విస్మరించిన, ప్రతిపక్షాలు, పార్టీలు పట్టించుకోని సమస్యలను ప్రజల పక్షాన ఎజెండాగా చేసుకుని పాలకుల నుండి అనేక సంక్షేమ పథకాలను ఫలితాల రూపంలో సమాజానికి అందించిందని అన్నారు. ఆరోగ్య శ్రీ, వికలాంగుల పెన్షన్, వృద్ధులు వితంతువుల పెన్షన్,ఆకలి కేకల పోరాటంతో రేషన్ కోట బియ్యం పెంచడం, ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ప్రతి వర్గం పక్షాన నిలబడి సమాజం పట్ల తన బాధ్యతను నిర్వర్తించిందని అన్నారు. అంబేద్కర్ ఉన్నప్పటి నుండి నేటి వరకు మిగిలి ఉన్న సమస్యల పరిష్కారం కోసం పీడిత వర్గాలను ఏకం చేసి దేశవ్యాప్త ఉద్యమాన్ని ఎమ్మార్పీఎస్ నిర్మిస్తుందని అన్నారు. అన్ని కులాలు చైతన్యమై మహాజన సమూహంగా నిర్మాణం కావాలని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన అందక పోవడం వల్లనే మాదిగలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారు అని అన్నారు. జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించాలని మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ముప్పై ఏళ్ళు రాజీలేని పోరాటం సాగిందని, ఆ పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చిందని, మాదిగలకు 9% రిజర్వేషన్లు దక్కాయి అని సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నో త్యాగాల ద్వారా సాధించుకున్న రిజర్వేషన్ ఫలాలు మాదిగ విద్యార్థులు నిరుద్యోగులు అందిపుచ్చుకొని అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి రావాలని, అందుకోసం వర్గీకరణ ఫలాలు అందుకునే విధంగా మాదిగ విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలి కోరారు. మందకృష్ణ మాదిగ సారథ్యంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జులై 7న మాదిగల ఆత్మగౌరవ ప్రతీకైనా ఎమ్మార్పీఎస్ జెండాను ప్రతి గ్రామంలో ఎగరవేయాలని అందుకోసం ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ విభాగాలను పునర్నిర్మానం చేసుకొని మాదిగలను శక్తివంతంగా తయారు చేయాలని అన్నారు. జులై 7 ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో ఒక పండుగ వాతావరణంలో ఎమ్మార్పీఎస్ జండా ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించాలని, ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి తోడ్పాటు అందించిన అన్ని కులాల, వర్గాల ప్రజల్ని పిలిచి సన్మానించి కృతజ్ఞత చాటాలని ఎమ్మార్పీఎస్ శ్రేణులను కోరారు. నూతన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గా మీసాల రాజశేఖర్ మాదిగ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయిని ఇండస్ట్రీ చైర్మన్ ముంత మల్లయ్య, మొలకలపల్లి నాగరాజు మాదిగ, గ్రామ అధ్యక్షులు మీసాల సహదేవుడు మాదిగ, సీనియర్ నాయకులు మీసాల శ్రీను మాదిగ,సీనియర్ నాయకులు గడ్డల రాముడు మాదిగ,అంబేద్కర్ యువజన అధ్యక్షులు దయ్యపు రాజు మాదిగ, పాము నాగులు మాదిగ,అంబేద్కర్ యువజన ప్రధాన కార్యదర్శి సింగవరం రాములు మాదిగ,దయ్యపు రవి వర్మ మాదిగ,బండారు విష్ణు మాదిగ,గడ్డమిది రాముడు మీసాల గంగూలీ మాదిగ,మీసాల సహదేవుడు మాదిగ,దయ్యపు తేజ మాదిగ,తోలు రాముడు మాదిగ,గడ్డమిది కర్నాకర్, మాదిగ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఎదుర్కోలేకనే కుట్ర

### మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్

- పెద్దవేడ్ అసైన్డ్ భూముల వివాదం కొత్తమలుపు
- ఇచ్చిన పిర్యాదు వెనక్కి తీసుకున్న రైతులు
- నాపై జరిగిన రాజకీయ కుట్రనే ఈ భూవివాదం
- రాజకీయంగా ఎదుర్కొలేకనే ఈ కుట్రలు





**చేవెళ్ల, ప్రతినిధి జూన్ 23(నవభూమి ):** షాబాద్ మండల పరిధిలోని పెద్దవేడు గ్రామంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, అదే గ్రామానికి చెందిన రైతుల అసైన్ భూముల్లో మట్టి తవ్వకాలు జరిపాడన్న వార్త సోమవారం కొత్త మలుపు తిరిగింది. అన్యాయంగా మా భూములను గుంజుకొని మా భూములలో మట్టి తవ్వకాలు జరిపాడని పెద్దవీడు గ్రామానికి చెందిన అసైన్ పట్టాదారులు షాబాద్ పోలీస్ స్టేషన్లో ఆదివారం ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. మరుసటి రోజు అయినా సోమవారం అదే రైతులు తమ భూములకు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ కు ఎలాంటి సంబంధం లేదని, శ్రీనివాస్ గౌడ్ పై ఇచ్చిన ఫిర్యాదును తిరిగి తీసుకుంటున్నామని వెల్లడించారు. దీనిపై శ్రీనివాస్ గౌడ్ వివరణ ఇచ్చారు. తనపై కొంతమంది రాజకీయ కక్షతోనే తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, తనను రాజకీయంగా ఎదగకుండా కొంతమంది చేస్తున్న దుచ్చర్యనే ఈ వివాదం అని ఆయన అన్నారు. తనపై పిర్యాదు చేసిన రైతులు మంచివారేనని కాని కొంతమంది రాజకీయ నా ప్రత్యర్థులు రైతులను తప్పుడు మాటలు చెప్పి తప్పు తోవ పట్టిస్తున్నారు. అందుకు మీడియా ముందు రైతులు మాట్లాడిన మాటలే నిదర్శం అని అన్నారు. అమ్ముకోవటం నేరమని తెలిసి అమ్ముతున్నారు. భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం సాగు చేసుకోవడానికి ఇచ్చిన ప్రభుత్వ అసైన్డ్ భూములను సాగు చేసుకుని ఫలాలను అనుభవించడానికి తప్ప, విక్రయించే హక్కు లేదని రెవెన్యూ చట్టం స్పష్టం చేస్తుంది. కానీ ప్రభుత్వ అసైన్డ్ భూములను అమ్ముకునే హక్కు లేదని తెలిసి కూడా అసైన్ దారులు ప్రైవేట్ వ్యక్తులకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వ భూములను కొనడం ఎంత నేరమో , అమ్ముకోవడం కూడా అంతే నేరం అన్న విషయం ప్రజలు తెలుసుకోవాలని రెవెన్యూ అధికారులు పదే పదే చెపుతున్న అసైన్ దారులు మాత్రం అవేమీ లెక్క చేయడం లేదు. ప్రభుత్వ ఆస్తులుగా పరిగణించిన అసైన్డ్ భూములను ప్రైవేట్ వ్యక్తులకు సంస్థలకు అమ్ముకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని రెవెన్యూ చట్టం చెపుతున్న రెవెన్యూ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. పెద్దవేడ్ గ్రామం రైతులు నాపై కొందరు రాజకీయంగా దెబ్బ తీయాలనే ఉద్దేశంతోనే ఇలాంటి దుష్ప్రచారం చేస్తున్నారు. భూమి లేని వారు కూడా నాపై ఫిర్యాదు చేయటం విడ్డురం. నేను నా గ్రామంలో నేను చేసిన అభివృద్ధిని ఓర్వలేకనే, వచ్చే స్థానిక ఎన్నికల్లో నన్ను దెబ్బ తీయాలని కొందరు రాజకీయ ప్రత్యర్థులు నాపై పరోక్షంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. అందులో భాగంగానే నిన్న జరిగిన వివాదం. ఇది సిగ్గుమాలిన చర్య. నిన్న ఫిర్యాదు చేసిన రైతులే ఈరోజు మీడియా ముఖంగా శ్రీనివాస్ గౌడ్ కు మాకు ఎలాంటి వివాదం కాని సంబంధం లేదని చెప్పటం నాపై జరుగుతున్న రాజకీయ కుట్రకు నిదర్శనం. రైతులను అడ్డంపెట్టుకుని, నాతో రాజకీయకీయంగా గెలవలేకనే ఇలాంటి కుట్రలు, కక్షసాధింపు చర్యలకు ప్రయత్నం చేస్తున్నారు. శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్ పెద్దవేడ్ గ్రామం. పెద్దవేడ్ గ్రామంలో అసైన్డ్ భూముల వివాదం యాద్రుచ్చికంగా జరిగింది. మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ కు ఈ వివాదానికి ఎలాంటి సంబంధం లేదు . శ్రీనివాస్ గౌడ్ పై ఇచ్చిన పిర్యాదు ను మేము వెనక్కి తీసుకోవటం జరిగింది. కావలి రవికుమార్ రైతు పెద్దవేడ్ గ్రామం షాబాద్ మండల పరిధిలోని పెద్దవేడు గ్రామంలో జరిగిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ పై జరిగిన వివాదం తొందరపాటులో జరిగిన సంఘటన. ఈ వివాదానికి శ్రీనివాస్ గౌడ్ కు ఎలాంటి సంబంధం లేదు. పెద్దమనుషుల మధ్య మాట్లాడిన తరువాత శ్రీనివాస్ గౌడ్ తప్పు లేదని తెలిసింది. ఆయనపై జరిగిన వివాదం యాదృచ్ఛికంగా జరిగినది.

# యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఒలంపిక్ రన్

- పచ్చ జెండా ఊపి ప్రారంభించిన వ్యవసాయ శాఖ అధికారి

**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 23** జిల్లా కలెక్టర్ఆదేశానుసార%శీ% మేరకు జిల్లా యువజన, క్రీడల శాఖ అధ్వర్యంలో. ఓలంపిక్ డే2025 సందర్భంగా సోమవారం ఉదయం 7.00 గం.లకు పట్టణంలోని నెహ్రూ పార్క్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు కార్యక్రమము నిర్వహించారు. ఈకార్య క్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వెంకట్ రెడ్డితో పాటు జిల్లా వ్యవసాయఅధికారి, డి.రామారావు నాయక్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ దామోదరరెడ్డిలతోపాల్గొని ప్రారంభించారు. అంతేగాక యువతకుఎంతో స్ఫూర్తినిచ్చారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ, యువత ప్రతిఒక్కరు విద్యతో పాటు వారికి ఇష్టమైన క్రీడలలో సాధన చేసి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఈకార్య క్రమంలో యువజన క్రీడల శాఖ, పోలీసు శాఖ, మున్సిపల్ శాఖ, సిబ్బంది, జనగామ జిల్లాక్రీడా అసోసియేష న్సభ్యులు జి.మనోజ్ కుమార్,కే. హనుమంత రావు, గోర్ సింగ్, రవి, అబ్బాస్, రంజిత్, సురేష్ రాజు, గుణ వర్ధన్యువత, క్రీడాకారులు ,క్రీడాభిమానులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న వారికి శ్రీ సాయిచంద్ర ఫౌండేషన్ చైర్మన్ ఇరుగు సిద్దులు, బి.వెంకటేశ్వర్లు టీ షర్ట్స్ అందించగా రన్లో పాల్గొన్నవారికి పండ్లు పంపిణి చేశారు.



# మంత్రి వాకిటిని కలిసిన సిద్ది వినాయక ప్రాపర్టీస్ యాజమాన్యం

### మంత్రిని సన్మానించిన సిద్ది వినాయక ప్రాపర్టీస్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి



**ఇబ్రహీంపట్నం, జూన్ 23 (నవభూమి ప్రతినిధి):** రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని శ్రీ సిద్ధి వినాయక ప్రాపర్టీస్ డెవలపర్స్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన్ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో పశుసంవర్ధక శాఖ సంబంధించిన సమస్యలు సబ్సిడీపై గడ్డి విత్తనాలు, మందులు, పాడి పరిశ్రమ పోషణ పెంపు ప్రోత్సాహం లాంటి తదితరులు అంశాలను చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వ మాయలోనే పశువుల పోషణ మందులు సబ్సిడీ పశుక్రాంతి లాంటి కార్యక్రమాలు చేపట్టి నిరుపేదలకు అండగా నిలిచారని మరో మారు పశుక్రాంతి లాంటి కార్యక్రమం చేపట్టాలని శ్రీ సిద్ధి వినాయక ప్రాపర్టీస్ డెవలపర్స్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి మంత్రిని కోరారు. మంత్రిని కలిసిన వారిలో శ్రీ సిద్ధి వినాయక ప్రాపర్టీస్ డెవలపర్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి జైపాల్ నాయక్, మార్కెటింగ్ చీఫ్ తన్య, సుజాత రాయ్, యాదగిరి, జవహర్ లాల్, విజయ్, భారత్, సుమన్, ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

# జిల్లా విద్యాధికారికి వినతి పత్రం అందజేత

### కాంగ్రెస్ నాయకులు ఎత్తం కృష్ణయ్య



**వీపనగండ్ల జూన్ 24 నవభూమి** ప్రభుత్వం ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పేరుతో ఒక పాఠశాల నుంచి మరో పాఠశాలకు మారిస్తే విద్యార్థుల చదువులు ఎలా కొనసాగుతాయని, కొత్త టీచర్లు వచ్చేవరకు వారి డిప్యూటేషన్ రద్దు చేయాలని కోరుతూ వీపనగండ్ల అమ్మ ఆదర్శ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎత్తం చిట్టెమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య, వనపర్తి జిల్లా విద్యాధికారికి అబ్దుల్ గని కి వినతి పత్రం అందజేశారు. వీపనగండ్ల స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో 6 నుంచి 10 తరగతి లకు 130 మంది విద్యార్థిని విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్నారని, గత సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి 100% ఉత్తీర్ణత సాధించారని డీఈఓ కు వివరించారు. ఇలాంటి పాఠశాల నుంచి డిప్యూటేషన్ పేరుతో ఇంగ్లీష్, సాంఘిక పాఠాలను బోధించే ఇద్దరు ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పేరుతో వనపర్తి, నాగవరం పాఠశాలకు పంపడం వల్ల పాఠశాలలో చదివే విద్యార్థులు చదువులకు దూరం కావాల్సి వస్తుందన్నారు. డిప్యూటేషన్ పేరుతో టీచర్లను వేరేచోటికి పంపించాల్సి వస్తే వారి స్థానంలో మరో టీచర్లను పంపించాలని కోరారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులు చదువులకు దూరం కావాల్సి వస్తుందని ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

### భూపాలపల్లి జిల్లా సంక్షేమ శాఖ అధికారి మల్లీశ్వరి

### కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులతో కలిసి నాషా ముక్త్ భారత్ కార్యక్రమం

**కాటారం,జూన్ 23 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో నాషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా సామూహికంగా మొక్కలు నాటారు. నాషా ముక్త్ భారత్ వారం రోజుల కార్యక్రమంలో భాగంగా ఈరోజు ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించ బడింది అని పాఠశాల ప్రిన్సిపల్ చల్ల సునిత తెలిపారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి పాల్గొని ఉపాద్యాయులు,విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించడమే లక్ష్యంగా మా శాఖ పని చేస్తోంది అని పేర్కొన్నారు. తరువాత విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి,నాశముక్త భారత్ లక్ష్యాలపై విలువైన సందేశాన్ని అందించారు. మత్తుకు వ్యతి రేకంగా సమాజంలో మార్పు తీసుకురావాలన్న సంకల్పంతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ప్రకృతి పరిరక్షణకి కట్టుబడి ఉండాలని,విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్పరిణామాలు,వాటి నివారణ కు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సిడిపిఓ శ్రీమతి రాధిక,కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల ప్రిన్సిపల్ చల్ల సునిత,పాఠశాల అధ్యాపకులు,జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



# దుద్దిల్ల శ్రీనుబాబుకు ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కాటారం,జూన్ 23 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు మొదటి సారి మండలానికి వచ్చిన సందర్భంగా కాటారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు.కాటారం మండలం బస్వాపూర్ గ్రామం నుండి కాటారం మండల కేంద్రం వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల తో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు.మండల కేంద్రం లోని మాజీ శాసన సభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు విగ్రహానికి,గారెపల్లి చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహానికి,మహాదేవపూర్ రహదారిలో ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాల వేశారు.గారేపల్లి చౌరస్తాలో నూతనంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన దుద్దిల్ల శ్రీనుబాబు ను వివిధ మండలాల నుండి, వివిధ గ్రామాల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పూల మాలలతో,శాలువాలతో సత్కరించారు.మండల కేంద్రం లోని అంబేద్కర్ కూడలిలో మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో శ్రీనుబాబు పై పూల వర్షం కురిపించారు.ఈ సందర్భంగా దుద్దిల్ల శ్రీనుబాబు మాట్లాడుతూ నా పై నమ్మకంతో నాకు పదవి కట్టబెట్టిన హై కమాండ్ కు కృతజ్ఞతలు తెలుపుతూ,నా పదవికి వందకు వంద శాతం న్యాయం చేస్తానని తెలిపాడు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా,వివిధ మండలాల,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జోగు సతీష్ కుటుంబ సభ్యులకు ఎర్రబెల్లి పరామర్శ



**పాలకుర్తి నవభూమి జూన్ 23** జనగామ జిల్లా దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన, గ్రామ బీఆర్ఎస్ కార్యకర్త జోగు సతీష్ ఇటీవల మరణించగా,విషయం తెలుసుకున్న మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మృతుని చిత్రపటానికి పులా మాల వేసి నివాళ్ళర్పించి,బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్,మాజీ మండల అధ్యక్షులు బస్వ మల్లేశ్,గ్రామ శాఖ అధ్యక్షులు లోడంగి వెంకటేశ్వర్లు, మండల,గ్రామ నాయకులు ఏల సుందర్,జోగు సోమనర్సయ్య, చింత యాదగిరి, కారుపోతుల బిక్షపతి, గొడిశాల మల్లేశ్, తోటకూరి కిష్టయ్య, దశరథ, సోమయ్య, యాదగిరి, యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖీ

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్




**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 23** వానాకాలం 2025కి సంబంధించిన పంట సాగుకై పెట్టుబడి సాయాన్ని రైతు భరోసా పథకం ద్వారా నిధులను విజయవంతంగా రైతుల ఖాతాలో జమచేసిన సందర్భంగా (మంగళవారం) నేడుసాయంత్రం6గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రిఏ.రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సోమవారం తెలిపారు. ఒక పండుగలా ఈకార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రతి రైతు వేదిక వద్ద ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఇందుకోసం ప్రతీ రైతు వేదికకు ఒక నోడల్ ఆఫీసర్గా మండల స్థాయి అధికారిని నియమించి రైతువేదికల వద్దకు పెద్దఎత్తున ప్రజాప్రతి నిధులు రైతులు చేరుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు

## ఉపాధ్యాయులకు పాఠశాలల పర్యవేక్షణ బాధ్యత అప్పగించే ఉత్తర్వులు నిలిపివేయాలి



**పాలకుర్తి నవభూమి జూన్ 23** జనగామ జిల్లా. పాలకుర్తి మండల కేంద్రంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్మడి అశోక్ సోమవారం ముఖ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్మడి అశోక్ మాట్లాడుతూ..రాష్ట్రంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల పనితీరును పర్యవేక్షించడానికి ఎస్జీటీ, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించి బాధ్యతలు అప్పగించడం సరికాదు అని ఇది విద్యారంగ తిరోగమన చర్య అని అన్నారు.ఇది విద్యారంగ సంక్షోభానికి దారితీస్తుంది.కావున వెంటనే ఈ ఉత్తర్వులను విరమించాలి. రాష్ట్రంలో ఉన్న 24వేల 146 పాఠశాలలను తనిఖీ చేయడానికి పది సంవత్సరాల అనుభవం ఉన్న సుమారు 2000 పైగా ఉపాధ్యాయులకు తనిఖీ బాధ్యతలు అప్పగించి, ప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం పొడవునా ఉపాధ్యాయులను తనిఖీ బాధ్యతలలో ఉంచడం వల్ల సేవలందిస్తున్న ఆయా పాఠశాలలో బోధన కుంటుపడుతుంది.ఫలితంగా విద్యా ప్రమాణాలు పడిపోతాయి.ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం అన్ని పాఠశాలలో విద్యా ప్రమాణాలకు చర్యలు తీసుకుంటామని చెబుతూనే, ఇలాంటి చర్యలకు పాల్పడడం అనాలోచితమైన నిర్ణయం. కామన్ సర్వీస్ రూల్ సమస్య పరిష్కరించి, పూర్తిస్థాయి మండల విద్యాధికారులను, డిప్యూటీ విద్యాశాఖ అధికారులను, జిల్లా విద్యాశాఖ అధికారులను నియమించి పాఠశాలల పర్యవేక్షణ కొనసాగించాలి. తరగతికి ఒక గది, తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయిస్తూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ఇప్పటికే పాఠశాలల్లో వేలాది ఉపాధ్యాయ ఖాళీలు ఉండడం వల్ల, బోధన స్తంభించిపోతున్నది, వెంటనే డీఎస్సీ ప్రకటించి ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు.

## యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్-కమ్-మెయిన్స్)బ్యాచ్లో ప్రవేశానికి దరఖాస్తులు



**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 23** యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్ బ్యాచులో ప్రవేశాలనిమిత్తంజూలై 13న జరిగే పరీక్ష ద్వారా అభ్యర్థుల ఎంపిక కొరకు జనగామ జిల్లాకు చెందిన అర్హులై రూ.3 లక్షల కన్నా తక్కువగా ఉన్నటువంటి తల్లిదండ్రుల వార్షికాదాయం కలిగి, ఏదైన గ్రాడ్యుయేషన్/ ప్రొఫెషనల్ డిగ్రీతో అర్హులైన ఎస్సి,ఎస్టి,బిసి(బిసి-పీడబ్ల్యూడి కలుపుకొని) నిరుద్యోగఅభ్యర్థులు ఆన్ లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని,జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి డాక్టర్ బి. విక్రంకుమార్ కోరారు. 2025-26 సంవత్సరానికి టిజిఎస్సి స్టడీసర్కిల్,హైదరాబాద్లో(10)నెలలవ్యవధికి ఉచితరెసిడెన్షియల్ కోచింగ్ ప్రోగ్రాం చేరిక కొరకు వెబ్ సైట్ హెచ్ టీ టీ పి://టీ ఎస్ స్టడి సర్కిల్.కో.ఇన్లో అప్లోడ్ చేయబడునని, ఆన్ లైన్ దరఖాస్తులు ఈనెల18 నుండి జులై 07 వరకు స్వీకరిస్తామన్నారు

## ప్రజా సమస్యలను
# తప్పనిసరిగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 23** ప్రజా సమస్యలను తప్పనిసరిగా పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్ (స్థానిక సంస్థలు), రోహిత్ సింగ్ (రెవెన్యూ)లతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్ద నుండి విజ్ఞాపనలను స్వీకరించారు.ఈసందర్భంగా ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులకు పంపించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. గ్రీవెన్స్ కార్యక్రమానికి 74విజ్ఞప్తులు వచ్చాయని తెలిపారు.రఘునాధపల్లి మండలం అశ్వరావుపల్లి గ్రామానికి చెందిన సరగండ్ల రంజిత్ తల్లిదండ్రులు చనిపోవడంతో నానమ్మ దగ్గర ఉండి పదవ తరగతి వరకు చదువుకున్నానని, నానమ్మ కూడా చనిపోవడంతో ఒంటరి వాడిగా మిగిలానని, ఉన్నత విద్య (ఇంటర్) చదివేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తితో కోరారు.నర్మెట్ట మండలం సూర్యబండ తండాకు చెందిన కేలోత్ అనిత, భర్త రవి దరఖాస్తు అందిస్తూ తమకు ఇల్లు లేదని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు.జనగామలోని రైతులకు వ్యవసాయంలో సాంకేతిక విజ్ఞానం అవసరముందని అందుకు నూతన వంగడాలపై అవగాహన కల్పించేందుకు కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాల్సిందిగా రైతులు.యాదగిరి,రామ కృష్ణ, భూక్య చందు నాయక్లు విజ్ఞాపనను అందించారు.జనగామ మున్సిపాలిటీలోని హనుమకొండ రోడ్లో సర్వే నెం.56 వెంచర్ పై కోర్టు కేసు కొట్టివేశారని ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు అనుమతించాలని సొసైటీ అధ్యక్షుడు నానాజీ, ఇండ్ల పట్టా దారులు వీర్ రెడ్డి, నరసమ్మ తదితరులు విజ్ఞప్తి అందజేశారు.గ్రీవెన్స్ అనంతరం వివిధ అంశాలపైన కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రగతి సాధించాలన్నారు భూభారతి క్రింద స్వీకరించినదరఖాస్తులను 100శాతం పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పెరగాల్సిన అవసరము%శీ%దన్నారు రైతులకు రైతు భరోసా నిధులు జమ అయ్యాయని ఫెర్టిలైజర్స్ కోసం రైతులు షాపులకు వస్తున్నందున నకిలీ విత్తనాల అమ్మకం జరగకుండా అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలన్నారు.సీజనల్ వ్యాధులపై గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు.ముఖ్యంగా త్రాగునీటిపైన దృష్టి పెట్టాలని ఇండ్లలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.అలాగే దోమలనివారణకుఫాగింగ్కుచర్యలు తీసుకోవాలన్నారు. చిన్నపిల్లలపట్లజాగ్రత్తలు తీసుకోవాలని,మున్సిపాలిటీలో సంబంధిత అధికారులు శానిటేషన్ నిర్వహణను పక్కాగా చేపట్టాలన్నారు ఈగ్రీవెన్స్ డేలో డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమంత్ నాయక్,జనగామ,స్టేషన్ఘనపూర్ ఆర్డీఓలు గోపిరామ్,డి.ఎస్.వెంకన్న, డిఆర్డిఓ.వసంత, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు..

## ప్రత్యేక యాత్ర ప్రదేశాల పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్




**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 23** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ విహార యాత్ర ప్యాకేజీ చేపట్టగా రూపొందించిన ప్రత్యేక యాత్ర పోస్టర్ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ముఖ్య అతిథులుగా పాల్గొని సోమవారం ఆవిష్కరించారు.ఈసందర్భంగా డిపో మేనేజర్ స్వాతి మాట్లాడుతూ, ఆర్టీసీ సంస్థ ప్రత్యేక యాత్ర ప్రదేశాలు చూడాలనుకునే వారికి ఐదు రూట్లలో ప్రయాణించేందుకు ప్రత్యేక విహార యాత్రల కొరకు(టూరు)ప్యాకేజీ అవకాశం కల్పించిందని తెలిపారు.రూట్-1 ద్వారా ఎక్స్ప్రెస్ బస్సులో ఒక్కరోజులోనే శ్రీరంగా పురం,బీచుపల్లి,జోగులాంబ యాత్ర స్థలాలు సందర్శించవచ్చునని పెద్దలకు రూ.1100/-, పిల్లలకు రూ.600/గా చార్జి నిర్ణయించినట్లు తెలిపారు.అలాగే రూట్ -2 ద్వారా డీలక్స్ బస్సులో రెండురోజుల ప్రయాణానికి గాను పర్ణశాల,భద్రాచలం ,కిన్నెరసాని డ్యాం,మల్లూరు, బొగత జలపాతం, మేడారం సమ్మక్క సారాలమ్మ, రామప్ప, లక్నవరం వంటి వాటికి పెద్దలకు రూ.1300 పిల్లలకు రూ.700 ధర నిర్ణయించారన్నారు..రూట్ -3 ఒక్కరోజులో ఎక్స్ప్రెస్ బస్సులో మల్లూరు, మేడారం,రామప్ప గట్టమ్మ,భద్రకాళి టెంపుల్ ఉంటాయని పెద్దలకు రూ.700, పిల్లలకు రూ.400చార్జి ఉంటుందన్నారు.రూట్-4 డీలక్స్ బస్సులో రెండు రోజుల ప్రయాణం ఉండగా మైసిగండి,దిండి,శ్రీశైలం యాత్రలకు పెద్దలకు రూ1300 పిల్లలకు రూ.700 చార్జి నిర్ణయించినట్లు తెలిపారు.రూట్-5 డీలక్స్ బస్సులో రెండు రోజుల ప్రయాణంతో విజయవాడ, అమరావతి ,భీమవరం,ద్వారకా తిరుమల సందర్శించవచ్చునని పెద్దలకు రూ.1700 పిల్లలకు రూ.900 చార్జి ఉంటుందన్నారు.ప్రత్యేక యాత్ర ప్రదేశాలను చూడాలనుకునేవారు ఈఅవకాశాన్నితప్పని సరిగా ఉపయోగించుకోవాలని కోరారు.ఇతర వివరాలకు సెల్ఫోన్ నెంబర్లు 73828 52923, 7382852818,9948164847, 7981951562 సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎండి. హుస్సేన్, ఎస్ ఎం.ఎం.సమ్మయ్య సూపరింటెండెంట్ వై.యాద మణి రావు ఏడిసి ఎంఉప్పలయ్య పాల్గొన్నారు.

## డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా
# మొక్కలు నాటిన బిజెపి నాయకులు



**కల్వకుర్తి,జూన్ 23,నవభూమిన్యూస్:-**భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీఆర్టికల్ 370 పోరులో 1953 జూన్ 23న అసువులు బాసిన రోజుని బలిదాన్ దివస్ గా జరుపుకోవడం భారతీయ జనతా పార్టీ సాంప్రదాయంగా కొనసాగుతోంది దాంట్లోభాగంగా ఈసంవత్సరం 72వ బలిదాన్ దివస్ దినోత్సవం భారతీయ జనతా పార్టీ కార్యాలయం కల్వకుర్తి పట్టణంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి బిజెపి నాయకులు నివాళులు అర్పించి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ పాలన 11 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా దానికి గుర్తుగా 11 మొక్కలు నాటారు కార్యక్రమంలోపట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్, మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు నరేడ్ల శేఖర్ రెడ్డి మాజీ పట్టణ అధ్యక్షులు బోడ నరసింహ మాజీ మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ మెంబర్ గుండోజు గంగాధర్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ చారి సీనియర్ నాయకులు పెద్దారి విజయ్ బాలరాజు గౌడ్ కుడుముల రాంరెడ్డి కిరణ్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు అభి గౌడ్ కొల్లూరి శ్రీధర్ మండల ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శులు నాప శివ పెద్దారి పర్వతాలు మండల ప్రధాన కార్యదర్శి శ్రీశైలం కార్యదర్శి తగుళ్ల వెంకటేష్ యాదవ్ పట్టణ కోశాధికారి లక్ష్మీనరసింహ నాయకులు కావేటి మహేష్ తోడేటి అరవింద్ రెడ్డి రాజు రెడ్డి నాప శివ సేన అఖిల్ చారి తదితరులు పాల్గొన్నారు

## విజయవంతంగా ముగిసిన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి
# దేవాలయం సంస్కృతిక కార్యక్రమాలు





**కల్వకుర్తి,జూన్ 23,నవభూమిన్యూస్:-**శ్రీ ఏకాదశి సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట దేవాలయంలో కొండపైన ఏర్పాటుచేసిన కళా మండపంలోని కల్వకుర్తి పట్టణానికి చెందిన జె.ఎస్ డాన్స్ స్టూడియో విద్యార్థినిలు కూచిపూడి మరియు దాండియా అంశాలపై శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో నృత్య ప్రదర్శనలు ఇచ్చారు.ఈ సందర్భంగా అద్భుతంగా ప్రదర్శించిన చిన్నారులకు ప్రశాంత పత్రాలు అందించి. గురువు శేఖర్ ని స్వామి వారి ప్రత్యేక ప్రసాదంతో షెల్లాతో సన్మానించిన ఆలయ కమిటీ నిర్వాహకులు భారతి సన్మానం సర్టిఫికెట్స్ అందజేశారు చిన్నారులకు గురువు కి.చిన్నారులు చేసిన నృత్యం అద్భుతంగా ఉందని మరోసారి మేము అవకాశం ఇస్తున్నామని త్వరలో జరగనున్న బ్రహ్మోత్సవాలకు స్వామివారి ఊరేగింపు కార్యక్రమంలో మరోసారి మీరు తప్పకుండా హాజరు కావాలనిఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు భారతిఈ సందర్భంగా మాట్లాడారు. ప్రపంచ డ్యాన్స్ అవార్డు గ్రత శేఖర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.పాల్గొన్న ప్రతి చిన్నారితో వారి తల్లిదండ్రులతో అందరితో కలిసి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలతో ప్రత్యేక దర్శనం కల్పిస్తూ వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణానికి చెందిన జేఎస్ డాన్స్ స్టూడియో శేఖర్ మాస్టర్ . కల్వకుర్తి సూపరెంటెంట్ డాక్టర్ శివరాం. డాక్టర్ యశోద భాయ్. ఆలయ కమిటీ నిర్వాహకులు డాన్స్ స్టూడెంట్స్ తల్లిదండ్రులు. తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ క్రీడ సంబరాలు పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్




**జనగామ నవభూమి ప్రతినిధి జూన్ 23** సోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ సమావేశం మందిరంలో తెలంగాణ క్రీడా సంబరాలు పోస్టర్ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సోమవారం ఆవిష్క రించారు ఈవాలీబాల్ క్రీడలో గెలుపొందిన వారు మొదటి బహుమతిగా ఒక లక్ష రూపాయలు పొందవచ్చునని ప్రకటించిన ఈవాలీబాల్ టోర్నమెంట్కు ఎంట్రీ ఫీజుగా 500రూపాయలు చెల్లించాల్సి ఉంటుంధని తెలిపారు.యువత చెడుమార్గాన్నివిడనాడి సన్మార్గంలో పయనించేందుకు సమాజంలో రాణించేందుకు క్రీడలను ఎక్కువగా ఉప యోగించుకోవాలన్నారు. మాదకద్రవ్యాలను సమాజం నుంచి పారద్రోలేందుకు క్రీడలను ఉపయోగించుకోవాలన్నారు. యువత భవిష్యత్తును కాపాడుకోవాలని కలెక్టర్ కోరారు.

## పలు సమస్యలపై జిల్లా కలెక్టర్కు వినతి పత్రం



**మహాముత్తారం జూన్23 నవ భూమి:** మహాముత్తారం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బోర్లగూడెంలోని హనుమాన్ నగర్ ప్రజల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. కరెంటు లేక చీకట్లో మగ్గుతున్నారని కరెంటు సమస్యను తీర్చాలని తాగునీటి సమస్యను తీర్చాలని అదేవిధంగా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా సహకరించాలని కలెక్టర్ ను కోరారు. హనుమాన్ నగర్ లో రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం సిసి రోడ్డు మంజూరు చేసి పేద ప్రజలకు సహకరించాలని కోరారు. బోర్లగూడెం గ్రామ పంచాయతీకి సంబంధించి ఇంకా పలు సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తూటి భాస్కర్ రెడ్డి, నర్సింగాపూర్ మాజీ సర్పంచ్ లక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అట్టెం రమేష్ పాల్గొన్నారు.


## దుద్దిల్ల శ్రీనుబాబుకు స్వాగతం పలికిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మహాముత్తారం జూన్23 నవభూమి:** తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీనుబాబు నియమితులైన సందర్భంగా మొదటిసారిగా కాటారం విచ్చేసిన ఆయనకు మహాముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ తూటి భాస్కర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

**కల్వకుర్తి,జూన్ 23,నవభూమిన్యూస్:-**కల్వకుర్తి నియోజకవర్గ0కల్వకుర్తి మండలంలోనితర్నికల్ గ్రామానికి చెందిన ఓర్సు హనుమంతు అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది.ఈ విషయాన్ని తర్నికల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్, రుక్మొద్దీన్, దేవయ్య ,ఏడుపుల బీరయ్య,వర్కలా పరుశరాములు,సాయి చెన్నయ్య,బంగారయ్య, ఈశ్వరయ్య,వడ్డే రాములు తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
8 హైదరాబాద్
మంగళవారం
24, జూన్, 2025

# పేదోడికి ఇందిరమ్మ ఇల్లు ఎక్కడ మంత్రి గారు..

**మహాముత్తారం జూన్ 23 నవభూమి:** మహాముత్తారం మండలం యామన్ పల్లి చౌరస్తాలో ఇందిరమ్మ ఇండ్ల జాప్యంపై మండల బీజేపీ పార్టీ నాయకులు ధర్నా చేపట్టారు. ధర్నాలో భాగంగా మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ మాట్లాడుతూ.. ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తా అని చెప్పి ఓట్లు వేసుకున్న మంథని ఎమ్మెల్యే పక్క నియోజకవర్గం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతున్న మన నియోజకవర్గంలో అర్హులైన వారి జాబితా ఇంకా విడుదల చేయకపోవడం సిగ్గు చేటు అన్నారు. ఇటీవల బీజేపీ పార్టీ ప్రెస్ మీట్ పెడితే మంత్రి మహాముత్తారం మండల కాంగ్రెస్ నాయకులతో ఏదో స్థానిక ఎన్నికల కోసం పైలెట్ ప్రాజెక్ట్ కింద మాదారం గ్రామంలో ముగ్గు పోయించారు, తప్పితే నిజమైన అర్హుల జాబితా ఎక్కడ? అని ప్రశ్నించారు. వారికి నిజంగా ఇండ్లు కేటాయించినట్లయితే అర్హులైన వారికీ కలెక్టర్ ముద్రతో ప్రొసీడింగ్ కాపీ ఎందుకు ఇవ్వలేదు?అలా ఇస్తే ముందుగా అర్హులైన వారి బ్యాంకు ఖాతాలో 1 లక్ష రూపాయలు జమ కావాలి కదా అలా ఎందుకు కాలేదు అన్నారు. కేవలం ఓట్ల రాజకీయం తప్ప నిజమైన అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే ఉద్దేశం లేదని అన్నారు. ఇప్పటికైనా మహాముత్తారం మండలంలో 341 ఇండ్లను అర్హులు అయినా పేదవాడికి కేటాయించాలని సూచించారు. లేకపోతే ఇంకా మా బీజేపీ పార్టీ నుండి పోరాటం ఆగదు అని హెచ్చరిక చేసారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీటీ రోడ్ల,బ్రిడ్జిలకు శంకుస్థాపనలు చేసిన ఎంపీ,ఎమ్మెల్యే



**కల్వకుర్తి,జూన్ 23,నవభూమిన్యూస్:**–కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ, కల్వకుర్తి మండలాల పరిధిలోని పలు గ్రామాలకు బీటీ రోడ్ల పనులకు,బ్రిడ్జి నిర్మాణాలకు సోమవారం ఎమ్మెల్యే,ఎంపీ శంకుస్థాపనలు చేశారు.వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామం నుంచి కుప్పగండ్లకు 2.50 కోట్లు,బైరాపూర్ నుంచి అజిలాపూర్ వరకు 4.80 కోట్లు,బైరాపూర్ నుంచి చాంద్రాయణపల్లి మీదుగా గోకారం వరకు 4.48 కోట్ల రూపాయలు అలాగే కల్వకుర్తి మండలం గుండూర్ నుంచి రంగాపూర్ మీదుగా మొకురాల వరకు బ్రిడ్జి నిర్మాణానికి 2.40 కోట్లు,గుండూర్ నుంచి సుద్దకల్ బ్రిడ్జి కి 3.00 కోట్లు, నాగర్ కర్నూల్ రోడ్డు లో కల్వకుర్తి నుంచి పంజుగుల బ్రిడ్జి కి 2.50 కోట్లు,తర్నికల్ నుంచి తోటపల్లి బ్రిడ్జి కి 4.00 కోట్లతో పాటు తోటపల్లి లో అంగన్వాడీ భవానీకి 8.00 కోట్లతో శంకుస్థాపనలు చేశారు.వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ కుమార్,ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు,భూపతి రెడ్డి,సంజీవ్ యాదవ్ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

### ఎస్సై మాధవరెడ్డి



**కల్వకుర్తి,జూన్ 23,నవభూమిన్యూస్:**–మద్యం మత్తులో జరిగే రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా కల్వకుర్తి పరిధిలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. వివరాల్లోకి వెళితే రాచూర్ గ్రామానికి చెందిన మనమోని రామస్వామి (40) తండ్రి లింగయ్య వృత్తి వ్యవసాయం డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడడం జరిగింది.రూ"700 జరిమానా రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై మాధవరెడ్డి తెలియజేశారు.

## ప్రభుత్వ భూమిలో పేదలుగుడిసెలు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 23** భూదాన్ పోచంపల్లి మండలంలోనీ జలాల్పురం గ్రామంలో శనివారం గ్రామంలోని 80 సర్వే నంబర్ లోని భూమిలో గ్రామానికి చెందిన ఇల్లు లేని పేదలు గుడిసెలు వేసుకున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న రెవెన్యూ అధికారులు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రభుత్వ భూమిలో గుడిసెలను తొలగించాలని వారు కోరారు. కానీ మా గ్రామానికి కేటాయించిన భూమిని వేరే వ్యక్తులకు కేటాయిస్తున్నారని ఎమ్మెల్యే నిన్న జరిగిన పోచంపల్లి పర్యటనలో తెలిపిన నేపథ్యంలో మా గ్రామానికి లో మా గ్రామానికి చెందిన పేద భూమిలేని పేదవారికి ఇండ్ల పట్టాలను అందించాలని వారు డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు చెప్పిన గుడిసెలు తీసేసే లేదని తెలపడంతో రెవెన్యూ అధికారులు పోలీసులు తిరిగి వెళ్ళిపోయారు.ఈ నేపథ్యంలో గ్రామస్తులు మాట్లాడుతూ సర్వే నంబర్ 80 లో ఉన్న భూమిలోఎన్నో ఏండ్లుగావ్యవసాయం చేయడంతో పాటు కబ్జాలో ఉన్నారని వారు తెలిపారు.కానీ ఇంతవరకు అధికారులు ఇక్కడ భూమిలేని పేదవారికి స్థలాలు కేటాయించకపోవడంతో పాటు గ్రామంలో ఉన్న మిగిలిన భూమిని ఇతర అవసరాల కోసంపట్టణంలోని అవసరాల కోసం కేటాయించడంతో ఎంతవరకు వారు ప్రశ్నించారు.గ్రామానికి చెందిన భూమిలో మా గ్రామంలోని భూమిలేని పేదలకు ఇళ్ల పట్టాలు అందించే వరకు గుడిసెలు తొలగించేది లేదని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు నాయకులు నక్క శ్రీనివాస్ రెడ్డి, గోరంటి ప్రదీప్ రెడ్డి, పాలకూరల ఆగయ్య, గుండ్ల భాస్కర్, పర్వతం రంగయ్య, శాపాక స్వామి, నరేష్ కుమార్, బైరు శివాజీ గుండ్ల శ్రీరాములు గుండ్ల మహేష్ పరమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన రూరల్ సీఐ ప్రసాద్

**మిర్యాలగూడ నవభూమి జూన్ 23:–** నషా ముక్త్ భారత్ అభియాన్ కింద మిర్యాలగూడ రూరల్ పోలీసు స్టేషన్ లో, స్టేషన్ పరిధిలోని అవంతిపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, కళాశాల ఆవరణలో మొక్కలను రూరల్ సీఐ పిఎన్డి ప్రసాద్ నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధాకర్, ఎస్ఐ లక్ష్మయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.





# సమగ్ర అభివద్ధికి సమన్వయంతో పనిచేయాలి

**కరీంనగర్, జూన్ 22 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి):** ఉమ్మడి జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని వ్యవసాయశాఖ, విద్యాశాఖ, హౌసింగ్, పంచాయతీరాజ్‌శాఖల పని తీరుపై ఆదివారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏడాదిన్నరగా గత పాలకుల హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని అన్నారు. జూలై వరకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అవసరమైన మేరకే యూరియా వాడాలని, అధికంగా వాడటం వల్ల భూ సారం తగ్గిపోతుందని తెలిపారు. ఈ విషయంపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఉమ్మడి జిల్లా పరిధిలో ఆయిల్ పామ్ సాగుపై మరింత శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రతి జిల్లాకు కేటాయించిన లక్ష్యాలకు మించి ఆయిల్ పామ్ విస్తరణ చేపట్టాలన్నారు. హార్టికల్చర్ అధికారులతో పాటు వ్యవసాయ శాఖలోని ఏఈఓ, ఏఓలు కూడా లక్ష్యాలు నిర్దేశించుకుని పని చేయాలని మంత్రి ఆదేశించారు. నగరం పరిసర ప్రాంతాల్లో కూరగాయల సాగు పెద్ద ఎత్తున చేయాలనాద్నరు.విద్యా శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి..విద్యా శాఖపై కలెక్టర్‌లు శ్రద్ధ వహించాలని, ప్రైవేటు పాఠశాలల కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు విద్య అందాలని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. విద్యార్థుల నమోదు పెంచాలని, ప్రభుత్వ పాఠశాలల్లో సాధిస్తున్న ఫలితాలను ప్రజలకు వివరించాలని మంత్రి ఆదేశించారు. పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ శాఖ, విద్యాశాఖ అధికారులు సంయుక్తంగా ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించాలన్నారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాలల నుంచి విద్యార్థులను తరలించాలని, వర్షాలు కురిసే లోపు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉమ్మడి జిల్లా సమీక్షలకు జిల్లా అధికారులు మాత్రమే రావాలని, క్షేత్రస్థాయి అధికారులను డిస్టర్బ్ చేయవద్దని సూచించారు. చిన్న జిల్లాలతో కలెక్టర్లు మరింత క్షేత్ర స్థాయిలో పనిచేసే అవకాశం లభించిందని, దీనిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాబోయే మూడున్న సంవత్సరాల్లో నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఎమ్మెల్యేలు నిరుపేదల జాబితాను కలెక్టర్లకు అందిస్తే ఇందిరమ్మ కమిటీల ద్వారా స్క్రూటినీ చేయించి, అర్హులైనవారందరికీ మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వరికంటే రెండింతల ఆదాయం వచ్చే పంటలను రైతులకు సూచించాలని, కూరగాయల సాగును విస్తరించాలన్నారు. కరీంనగర్‌లోని జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను కలెక్టర్ సందర్శించి అక్కడ పరిస్థితులపై నివేదిక అందించాలని ఆదేశించారు.తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా– మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తొమ్మిది రోజుల వ్యవధిలో తొమ్మిది వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు అన్నదాతల ఖాతాలో జమ చేస్తున్న వ్యవసాయ శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రైతులు పూర్తిస్థాయిలో కాకపోయినా తమకు ఉన్న పొలంలో కొంతమేర ఆయిల్ పామ్ సాగు చేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలో ఒక గుంట భూమి కూడా పడావు పడకుండా సాగు జరగాలని అన్నారు. బడి బాట కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల నాణ్యత పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు. పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక సరఫరా చేస్తున్నామని, పేదలకు మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణాలు అందించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభమయ్యేలా చూస్తున్నామన్నారు.ప్రాజెక్టు భూసేకరణకు నిధులు ఇవ్వాలి– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. మొదటి ఏడాది 62 వేల కోట్ల రూపాయల రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు. ఎరువుల కొరత ఎక్కడా లేదని, ప్రతి మండలం వద్ద అవసరమైన స్టాక్ అందుబాటులో పెడుతున్నామని అన్నారు. వేములవాడ నియోజకవర్గంలో సూరమ్మ ప్రాజెక్టు, శ్రీపాద నారాయణపురం ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణ చేసేందుకు నిధులు విడుదల చేయాలని కోరారు.రోడ్ల పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి..– కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. భారత దేశం అవసరాల కోసం పెద్ద ఎత్తున ఎడిబుల్ ఆయిల్ దిగుమతి చేసుకుంటుందని, దీనిని తగ్గించేందుకు ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచేలా ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. వరి పంట సాగు చేయడం వల్ల సంవత్సరానికి ఎంత ఆదాయం వస్తుంది, ఆయిల్ పామ్‌తో ఎంత ఆదాయం వస్తుందో స్పష్టంగా తేడా తెలిసేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. తాను 48 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నానని, మూడు క్రాప్‌ల ద్వారా 16 టన్నుల దిగుబడి వచ్చిందన్నారు. వరి, ఇతర పంటలకు ఆరు నెలల్లో వచ్చే ఆదాయం ఆయిల్‌పామ్ ద్వారా మూడు నెలల్లో వచ్చిందని తెలిపారు. ఆయిల్ పామ్ గెలల కట్టింగ్ కూలీలకు నైపుణ్యంపై శిక్షణ ఇవ్వాలని, ఆయిల్ పామ్ కంపెనీలను చిగురుమామిడిలో ఏర్పాటు చేయాలని కోరారు. కరీంనగర్‌లో 120 రోడ్ల పనులు ఆగిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, పెండింగ్ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. కేబుల్ బ్రిడ్జి డైనమిక్ లైటింగ్ పని తీరు పర్యవేక్షించాలని అన్నారు.సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి– జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ... సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్ తమ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కోరారు. జగిత్యాల జిల్లాలో అధిక మొత్తంలో ఆయిల్ పామ్ సాగు చేసేందుకు రైతులకు విస్తృత అవగాహన కల్పిస్తున్నామని, ఆయిల్ ఫామ్ పంటకు ధర పెంచేలా చూడాలని అన్నారు.

## మిషన్ వాత్సల్యపై మోడల్ స్కూల్‌లో అవగాహన








**మిర్యాలగూడ నవభూమి జూన్ 23:–** దామచర్ల ప్రాజెక్టు పరిధిలోగల దామచర్ల మండలం లోగల మోడల్ స్కూల్ లో మిషన్ వాత్సల్య పథకంపై కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం బాధ్యులు రమణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సి. హెచ్.సుజిత మాట్లాడుతూ బాలికలకు చట్టాలు, సమస్యల, బాల్యవివాహాల, ఫోక్సు చట్టం వ్యక్తిగత పరిశుభ్రత, న్యూట్రిషన్ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నరహరి స్టాఫ్, ఆశ్రిత ఎన్జీవో జి కవిత ,హెల్త్ మాధురి, వరమ్మ ఏఎన్ఎం ,అంగన్వాడీ టీచర్స్ అరుణ కుమారి, కరుణమ్మ ఆశా వర్కర్ ఆచాలి పాల్గొన్నారు. కిశోర బాలికలచే ప్రతిజ్ఞ చేయించారు.

## నీటి సంరక్షణ పనులు పరిశీలించిన కేంద్ర జలవనరుల అధికారి సంతోష్ కుమార్



**మిర్యాలగూడ నవభూమి జూన్ 23:–** మిర్యాలగూడ మండలంలో కొత్తగూడెం, ములకలకాలువ, రాయిని పాలెం, ఆలగడప, అవంతిపురం, తక్కళ్ళపాడు, తడకమళ్ళ, చిల్లాపురం, టీక్య తండా, శ్రీనివాస్ నగర్, జప్తి వీరప్పగూడెం గ్రామ పంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిర్మించిన నీటి సంరక్షణ పనులను , ఇంకుడు గుంతలను కేంద్ర జల సంఘం (నోడల్ అధికారి సంతోష్ కుమార్ సోమవారం పరిశీలించారు. నీటి సంరక్షణ పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం మిర్యాలగూడ క్లస్టర్ ఎపిడి బాలకృష్ణ, ఎంపీడీఓ ఎం.శేషగిరి శర్మ, ఏపీఓ కళావతి, టెక్నికల్ అసిస్టెంట్లు పురుషోత్తం, రేణుక, రాజేశ్వరి, , శ్రీనివాస్, ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నవభూమి ఎఫెక్ట్




**పరిగి,జూన్ 23 (నవభూమి)** ఆదివారం నాడు నవ భూమి పత్రికలో ప్రచురితమైన అంతా నా ఇష్టం ఎవర్రా ఆపేది అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. సోమవారం వికారాబాద్ జిల్లా దోమ మండల గ్రామపంచాయతీ అనుసంధానమైన ఉదన్ రావు పల్లి లో రెవెన్యూ అధికారులు పోలీసులు పొల్లల దగ్గర 10 ఇసుక డాంపు లను గుర్తించి రెవెన్యూ అధికారులకు అప్పగించారు.అనంతరం వారు పంచనామ చేసి బహిరంగా వేలం వేసి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామని వారికి హెచ్చరించారు.



## పశువుల అక్రమ రవాణాదారులపై కేసు నమోదు

**మహాముత్తారం, జూన్ 23 నవభూమి:** మహాముత్తారం మండలం యామన్‌పల్లి వద్ద అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. పశువులను అక్రమంగా రవాణా చేస్తున్నారనే పక్కా సమాచారం మేరకు పశు వైద్యాధికారి, పోలీసులు సంయుక్తంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో బోర్లగూడెం నుంచి వస్తున్న బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా అందులో ఏడు కోడెద్దులు, రెండు ఆవులను గుర్తించారు. అక్రమంగా తరలిస్తున్న పశువులను కాళేశ్వరంలోని శ్రీ కృష్ణ గోశాలకు తరలించిన పోలీసులు అక్రమ రవాణా చేస్తున్న మొగిలి సంపత్, జక్కుల రమేష్‌తో పాటు వాహన యజమాని జక్కుల శ్రీధర్‌లను అదుపులోకి విచారించగా భూక్య సంపత్, అజ్మీరా రవిలు విక్రయించినట్లు తెలిపారు. ఈ మేరకు పశువైద్యాధికారి ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ ఆకుల మహేందర్ తెలిపారు.

## హత్యాయత్నం చేసిన ముగ్గురిపై కేసు నమోదు

**మహాముత్తారం, జూన్ 23 నవభూమి:** మహాముత్తారం గ్రామపంచాయతీ పరిధిలోని నేతకానిపల్లిలో మద్యం మత్తులో ఓ యువకుడిపై హత్యాయత్నం చేసిన సంఘటనలో ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ ఆకుల మహేందర్ తెలిపారు. ఏఎస్ఐ కథనం ప్రకారం నేతకానిపల్లికి చెందిన గుంపుల భానుప్రసాద్ పై కొండ అరవింద్ అనే యువకుడు ఆదివారం బీరు సీసాతో దాడికి పాల్పడినట్లు తెలిపారు. యువకులు జాడి సుభాష్, కొండ విష్ణు దీనికి సహకరించారని, నలుగురు కలిసి ఒకచోట కూర్చొని మద్యం తాగుతుండగా గతంలో సుభాష్ బాను ప్రసాద్ మధ్య జరిగిన గొడవ ప్రస్తావనకు రాగా మాట మాట పెరిగి అక్కడే ఉన్న బీరు సీసాను పగలగొట్టి కొండ అరవింద్ భాను ప్రసాద్ పొట్టలో దాడి చేసేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. అతను చేతులు అడ్డుపెట్టడంతో చేతులకు తీవ్ర గాయాలు అయ్యాయని, బాధితుడి ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

## డబుల్ బెడ్ రూం ఇళ్లు డ్రాలోని లబ్ధిదారులకు కేటాయించాలి

### కలెక్టర్‌కు వినతిపత్రం





**మిర్యాలగూడ నవభూమి జూన్ 23:–** మిర్యాలగూడ పట్టణ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులందరూ కలిసి నల్గొండ కలెక్టరేట్ లో మిర్యాలగూడ పట్టణంలోనీ డబుల్ బెడ్ రూం ఇళ్లు అప్పగించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠికి హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో లబ్ధిదారులు వినతిపత్రం సోమవారం సమర్పించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 566 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను డ్రా పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా అధికారుల మధ్యన జరిగిందనీ రెండు సంవత్సరాలు గడుస్తున్న నేటి వరకు ఇండ్లు మంజూరు అప్పగించలేదన్నారు. 99 శాతం పూర్తయినవనీ లబ్ధిదారులకు కేటాయించాలని గత రెండు నెలలుగా మిర్యాలగూడలో ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్, డిఏఓలకు వినతిపత్రాలు సమర్పించామనీ, సోమవారం కలెక్టరేట్ లో కలెక్టరుని కలిసి వినతిపత్రం సమర్పించారు. పత్రాన్ని సంబంధిత హౌసింగ్ కార్పొరేషన్ అధికారికి, కలెక్టర్ చెప్పి ఇచ్చారు. మిర్యాలగూడ పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణము పూర్తయినవనీ డ్రాలో లబ్ధిదారులు పేర్లున్నవారికి మాత్రమే ఆ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయిస్తాము ఆ ప్రక్రియ త్వరలోనే అవుతుంది రోడ్డు అసంపూర్తిగా ఉన్న కారణంగా డబుల్ బెడ్ రూమ్ ల సాంక్షన్ చేయటం నిలిపి వేశారన్నరు. త్వరలోనే స్థానిక శాసనసభ్యులు, సబ్ కలెక్టర్ తో మాట్లాడి రోడ్డు వేయించి గత ప్రభుత్వంలో లబ్ధిదారులందరికీ కేటాయిస్తామని హామీ ఇచ్చారు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎండి.నాజర్ అలీ మీర్జా, స్టేట్ యూత్ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ పర్వేజ్, జిల్లా అధ్యక్షులు ఐల వెంకన్న గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు బుర్హాన్ ఖాన్ లబ్ధిదారులు కౌసల్య, సాదిక్, మనోహర్, ఖాదర్, లల్లు, సరిత, అస్మ, ఆయేషా పాల్గొన్నారు

## ఐదు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం, ఆటో స్వాధీనం

### ఇద్దరిపై కేసు నమోదు






**మిర్యాలగూడ నవభూమి జూన్ 23:–** మిర్యాలగూడ రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని నందిపాడు గ్రామ శివారులోని కేశవ దాబా హోటల్ వద్ద సోమవారం ఒక ఆటోలో పిడిఎస్ బియ్యం తరలిస్తున్నారని సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి తనిఖీ నిర్వహించగా ఎపి 24 ఎక్స్ 6052 అను గలదానిలో మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన షేక్ మౌలానా అతని భార్య షేక్ షాహినాలు ఉప్పు, ముగ్గు అమ్ముతూ సమయంలో తెల్లరేషన్ కార్డుదారుల వద్ద తక్కువ ధరకు పిడిఎస్ బియ్యం సుమారు 5 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసి వాటిని ఆటోలో ఎక్కువ ధరకు అమ్మేందుకు త్రిపురారం వైపు తీసుకు వెళ్తున్నట్టు ఒప్పుకోలు చేయగా పిడిఎస్ బియ్యం, ఆటోను స్వాధీనపరుచుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రూరల్ పోలీసులు తెలిపారు.